జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 35 | హైదరాబాద్, నవంబరు 30 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

### తెలంగాణలో మూడు ప్రాజెక్టులకు ..
# సాంకేతిక సలహా కమిటీ ఆమోదం



న్యూఢిల్లీ, : గత ఏడాది జులైలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్లో కేంద్ర ప్రభుత్వం ఆమోదం లేని ప్రాజెక్టుల జాబితాలో ఉన్న మూడు ప్రాజెక్టులకు మంగళవారం టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలోని శ్రమశక్తి భవన్లో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి పంకజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మూడు ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతున్నట్టు ప్రకటించారు. ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు ఇలా ఉన్నాయి.
ముక్తేశ్వర (చిన్న కాళేశ్వరం) ఎత్తిపోతల పథకం (భూపాలపల్లి జిల్లా)ఛనాక కోరాట బ్యారేజి (ఆదిలాబాద్ జిల్లా)చౌటుపల్లి హనుమంత రెడ్డి ఎత్తిపోతల పథకం (నిజామాబాద్ జిల్లా)ఈ ప్రాజెక్టుల ఆమోదానికి సంబంధించి అడ్వైజరీ కమిటీ మినిట్స్ త్వరలోనే జారీ చేయనున్నట్టు కేంద్రం ఓ ప్రకటనలో పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్లో ఆమోదం పొందని ప్రాజెక్టుల జాబితాలో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)లను సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం సూచించిన విషయం తెలిసిందే. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 2021 సెప్టెంబర్లో కేంద్ర జల సంఘానికి, గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు డీపీఆర్లను రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. కేంద్ర జలసంఘంలోని వివిధ విభాగాలు ఈ డీపీఆర్లను కూలంకశంగా పరిశీలించి చివరకు ఆమోదం తెలిపాయి. అనంతరం గోదావరి బోర్డు పరిశీలన కోసం పంపించగా, ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన 13వ బోర్డు మీటింగులో ఈ ప్రాజెక్టుల గురించి చర్చ జరిగింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మూడు ప్రాజెక్టులను వ్యతిరేకించినప్పటికీ, బోర్డు తన రిమార్కులతో మళ్లీ కేంద్ర జలసంఘానికి పంపించింది.
(మిగతా 2లో..)

### యన్.టి.ఆర్.జిల్లా
# పార్స్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు
## పార్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్‌గా తట్టి అర్జునరావు



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యన్.టి.ఆర్.జిల్లా పార్స్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేశారు. విజయవాడ స్నేహ కార్యాలయం లో జరిగిన పార్స్ సమావేశం లో స్టేట్ కో ఆర్డినేటర్ **నమ్మి. అప్పారావు మాట్లాడుతూ** బహుజన రాజ్యాధికార స్థాపనకు నియోజక వర్గ కమిటీల నిర్మాణ క్రమం లో ఎ.పి లో 80 నియోజక వర్గాలలో కమిటీలు పూర్తయ్యాయని,ఒక లక్షా ఇరవై వేలమంది సభ్యులుగా చేరినట్లు తెలియచేశారు. (మిగతా 3లో..)



# భయపడొద్దు.. వచ్చేది భాజపా ప్రభుత్వమే..

**భైంసాలో హిందూ సమాజం భయపడాల్సిన అవసరం లేదు..**
**భాజపా అండగా ఉంటుంది**
**మిగులు నిధులతో ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ అప్పుల పాలు చేశారు**
**కేసీఆర్ మళ్లీ సీఎం అయితే మరో రూ.5లక్షల కోట్లు అప్పు చేస్తారు**
**రాష్ట్రంలోని పేదలందరికీ ఉచిత విద్య, వైద్యం అందిస్తాం**
**భైంసా బహిరంగ సభలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**



**(రాష్ట్రంలో వచ్చేది భాజపా ప్రభుత్వమే, అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలందరికీ ఉచిత విద్య, వైద్యం అందిస్తామని ఆ పార్టీరాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని బాజాపా శ్రేణులకు పిలుపునిచ్చారు.)**

(వివరాలు 2లో..)

## దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరం హైదరాబాద్ :కేటీఆర్



హైదరాబాద్ : దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన ఉత్తమ నగరంగా హైదరాబాద్ ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. విశ్వనగరం హైదరాబాద్‌కు ఎన్నో అంతర్జాతీయ అవార్డులు, గుర్తింపు దక్కాయని తెలిపారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ ఎకో ఫ్రెండ్లీ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రీ ప్లానెట్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గత 5 వేల సంవత్సరాల్లో జరిగిన నగరీకరణ రాబోయే 50 ఏండ్లలో జరుగుతుందన్నారు. నగరీకరణతో పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. దేశంలో పట్టణీకరణ వేగంగా జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. హైదరాబాద్‌లో రోజు 6 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సేకరిస్తున్నామని తెలిపారు. వ్యర్థాలతో కరెంట్ ఉత్పత్తి చేసేందుకు విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీల్లో ఎఫ్ఎస్‌డీపీ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. (మిగతా 2లో..)

## నాంపల్లి కోర్టుకు వైఎస్ షర్మిల..
**షర్మిలకు వైద్య పరీక్షలు పూర్తి**
**విజయమ్మ హౌస్ అరెస్టు...**
**షర్మిల వచ్చే వరకు దీక్ష కొనసాగిస్తానంటున్న విజయమ్మ**



హైదరాబాద్ :పోలీస్ స్టేషన్ లోనే షర్మిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అమీర్ పేట్ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్లు వైద్యపరీక్షలు చేశారు. ఆమెను నాంపల్లి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. 41- సీఆర్పీసీ కింద నోటీసులు అందించి రిమాండ్ చేసే అవకాశం ఉంది. మరోవైపు పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న షాపుల్ని క్లోజ్ చేయించారు పోలీసులు. మరోవైపు లోటస్ పాండ్‌లో వైఎస్ విజయమ్మ నిరాహార దీక్ష కొనసాగుతోంది. తన బిడ్డను చూసే హక్కు కూడా లేదా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. కూతురిని చూడటానికి వెళ్తే పోలీసులకు వచ్చిన ఇబ్బందేంటని నిలదీశారు. షర్మిలను పరామర్శించేందుకు బయల్దేరిన విజయమ్మను
(మిగతా 2లో..)

## బీజేపీలో చేరిన డీసీసీ నేత రామారావు పటేల్

మహాసంగ్రామం యాత్ర సందర్భంగా భైంసా పట్టణంలో జరిగిన బహిరంగ సభలో జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రామారావు పటేల్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోర్టు ఆంక్షలు పోలీసుల 144 సెక్షన్ వంటి కారణాలతో భైంసా సభకు ప్రజలు అంతంత గానే వస్తారని, ఊహించి నప్పటికీ భారీగా జనం తరలి రావడంతో కమలం శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. బహిరంగ సభ వేదిక నుంచి కార్యకర్తలు నాయకులు బండి సంజయ్ పాదయాత్రను గుండెగం వైపు ముందుకు తీసుకువెళ్లారు. కాగా, సభ ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు సుమారు ఐదు గంటలు ఇంటర్నెట్ సేవలు నిలిపి వేయడం గమనార్హం.

## ఇందిరా గాంధీ కన్నా గొప్పోడివా..?: ఈటెల

దేశంలో ఎమర్జెన్సీ పెట్టిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కన్నా ఎక్కువగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ధ్వజమెత్తారు. ఇందిరాగాంధీని సాగనంపిన తెలంగాణ ప్రజలు నిన్ను సాగనంపలేరా.. నువ్వేమైనా ఇందిరా గాంధీ కన్నా గొప్పోడిగా అని ప్రశ్నించారు. బాసర ట్రిబుల్ ఐటీలో విద్యార్థులు నాణ్యమైన ఆహారం కోసం పోరాటానికి దిగితే అణచివేసే కుట్రలు చేసిన కేసీఆర్‌కు విద్యార్థులే చుక్కలు చూపించారని పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ వచ్చే ఎన్నికల్లో 20వ రాష్ట్రంగా తెలంగాణలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు

# కంటి వెలుగు రెండో విడతకు రూ. 200 కోట్ల నిధులు విడుదల




హైదరాబాద్ : వచ్చే ఏడాది జనవరి 18న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోయే కంటి వెలుగు రెండో విడత కార్యక్రమానికి రూ. 200 కోట్ల నిధులు విడుదల అయ్యాయి. ఈ మేరకు నిధుల విడుదలపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అందరు కలిసి ఉత్సాహంగా పని చేసి కంటి వెలుగు-2ని విజయవంతం చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు-2 కార్యక్రమం ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, క్వాలిటీ టీమ్స్, ప్రోగ్రామ్ ఆఫీసర్లకు ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, మొదటి విడుతలో భాగంగా 1.54 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 50 లక్షల మందికి అద్దాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రెండో విడుతలో భాగంగా కోటిన్నర మందికి పరీక్షలు నిర్వహించి, 55 లక్షల మందికి కళ్లద్దాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు హరీశ్‌రావు తెలిపారు. ఇందులో 30 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్, 25 లక్షల మందికి ప్రిస్క్రిషన్ గ్లాసెన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తొలి సారి 827 బృందాలు పని చేస్తే.. ఇప్పుడు ఆ సంఖ్యను 1500కు పెంచినట్లు చెప్పారు. బృందాలకు అవసరమైన ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తామని, రెగ్యులర్ సర్వీసులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. డీఎంహెచ్ఓలు బాగా పని చేయాలని, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## సాంకేతిక సలహా కమిటీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

లొటస్ పాండ్ దగ్గర పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే దాడులు చేస్తారా అని తెలిపారు. షర్మిల ఇంటికొచ్చే వరకు దీక్ష చేస్తానని చెప్పారు. అసలు షర్మిల చేసిన నేరమేంటని నిలదీశారు. కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్ లేవనెత్తిన అన్ని అభ్యంతరాలను పున:సమీక్షించి ఈ మూడు ప్రాజెక్టులకు టెక్నో ఎకనమిక్ క్లియరెన్స్ ఇవ్వవచ్చునని సిఫార్సు చేస్తూ అడ్వైజరీ కమిటీకి పంపించింది. మంగళవారం జరిగిన అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ మూడు ప్రాజెక్టులపై వివరమైన చర్చ జరిగింది. సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు తెలంగాణా ప్రభుత్వ ప్రతినిధులు సమాధానాలిచ్చారు. ఈ సమాధానాలకు సంతృప్తి చెంది ఈ మూడు ప్రాజెక్టులకు ఆమోదం తెలుపనున్నట్టు కమిటీ ఛైర్మన్ పంకజ్ కుమార్ ప్రకటించారు. త్వరలోనే మినిట్స్ జారీ చేస్తామని అన్నారు. సమావేశంలో జల శక్తి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, కేంద్ర జల సంఘం ఛైర్మన్ ఆర్కే గుప్త, సభ్యులు చంద్రశేఖర అయ్యర్, రుష్విందర్ వోరా, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్లు, పైథాంకర్, బిపి పాండే, వివిధ విభాగాల డైరెక్టర్లు, ఆర్థిక, వ్యవసాయ, ఇంధన మంత్రిత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ తరపున స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్, ఇంజనీర్–ఇన్–చీఫ్ సి. మురళీధర్, ఎన్. వెంకటేశ్వర్లు (రామగుండం), చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ (ఆదిలాబాద్), మధుసూధన్ (నిజామాబాద్ ), సిఎం ఓఎస్డీ శ్రీధర్ రావు దేశ్‌పాండే పాల్గొన్నారు.

## నాంపల్లి కోర్టుకు వైఎస్ షర్మిల..

(మొదటి పేజీ తరువాయి)

పాదయాత్ర చేస్తే తప్పా? పాదయాత్ర చేయడం రాజ్యాంగ విరుద్ధమా? అని ప్రశ్నించారు. తాము ప్రభుత్వాలు నడిపామని..? తమకు పోలీసులు కొత్తేమీకాదన్నారు. నిరసన తెలిపితే షర్మిలను అరెస్ట్ చేస్తారా అని నిలదీశారు. పాదయాత్ర ముగిసే టైంలో ఇలా దాడులు చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోకతప్పదని.. ప్రజల నుంచి షర్మిలను ఎవ్వరూ వేరు చెయ్యలేరన్నారు. తన బిడ్డను చూసే హక్కు కూడా లేదా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. తన బిడ్డను చూడటానికి వెళ్తే పోలీసులకు వచ్చిన ఇబ్బందేంటని నిలదీశారు. షర్మిలను పరామర్శించేందుకు బయల్దేరిన విజయమ్మను లొటస్ పాండ్ దగ్గర పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో అక్కడే నిరాహార దీక్షకు దిగిన విజయమ్మ.. తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. షర్మిల ఇంటికొచ్చే వరకు దీక్ష చేస్తానన్నారు. అసలు షర్మిల చేసిన నేరమేంటని నిలదీశారు. పాదయాత్ర చేస్తే తప్పా? పాదయాత్ర చేయడం రాజ్యాంగ విరుద్ధమా? అని ప్రశ్నించారు. తాము ప్రభుత్వాలు నడిపామని..? తమకు పోలీసులు కొత్తేమీకాదన్నారు. పాదయాత్ర ముగిసే టైంలో ఇలా దాడులు చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోకతప్పదని.. ప్రజల నుంచి షర్మిలను ఎవ్వరూ వేరు చెయ్యలేరన్నారు.

## దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరం హైదరాబాద్ :కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు జీడీపీ 45 శాతంపైగా అర్బన్ సిటీ నుండి వస్తుందన్నారు. హైదరాబాద్ బెస్ట్ సిటీ ఇన్ ఇండియా అని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీనర్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. వాతావరణంలో మార్పుల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ మధ్య కాలంలో క్లౌడ్ బరెస్ట్ అయ్యి ఒకే చోట భారీ వర్షపాతం నమోదవుతుందని గుర్తు చేశారు. డ్రై వేస్ట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. అన్ని మున్సిపాలిటీల్లో సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. దోమకొండ పోర్ట్, కులీకుతుబ్ షా పోర్టు యునెస్కో గుర్తింపు పొందిందని తెలిపారు. తెలంగాణలో 118 పురాతన కట్టడాలు పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. దేశంలో పట్టణీకరణ జరుగుతున్న నగరాల్లో తెలంగాణ రాష్ట్రం ముందుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఎకో టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి

**జెడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు చింతల మాదర నిర్వాహకులకు చెక్కులు పంపిణీ**



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 29 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు లు తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో చింతల మాదర జలపాతం నిర్వహణలో ఖర్చులు పోగా మిగిలిన మొత్తాన్ని జిల్లా అటవీ శాఖ అధికారి దినేష్ కుమార్ తో కలిసి మంగళవారం నిర్వహణ గ్రామాలలోని 6 గురికి చెక్కు లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సహజ వనరులు అనేకం ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు. తిర్యాని మండలంలోని చింతల మాదర జలపాతం నిర్వహణలో రూ 1,90,000 వరకు ఆదాయం వచ్చిందని, వాటిలో ఖర్చులు పోగా మిగిలిన మొత్తం రూ 1,04,000 జలపాతాన్ని నిర్వహించిన గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భయపడొద్దు.. వచ్చేది భాజపా ప్రభుత్వమే..

(మొదటి పేజీ తరువాయి)

మంచిర్యాల బ్యూరో, నవంబర్ 29, ( భైంసా) :రాష్ట్రంలో వచ్చేది భాజపా ప్రభుత్వమేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మిగులు నిధులతో ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. ప్రజా సంగ్రామయాత్రలో భాగంగా మంగళవారం భైంసా సమీపంలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. తెరాస సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మత కల్లోలం సృష్టించే యంఐయం రాష్ట్రంలో ఎక్కడైనా తిరగచ్చు మేము మాత్రం కోర్టు అనుమతి తీసుకుని రావాలా అని ప్రశ్నించారు. “బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల కోసం భాజపా ఎంతకైనా తెగించి పోరాడేందుకు సిద్ధంగా ఉంది. అక్కడి కాంట్రాక్టర్ కేసీఆర్ చుట్టం కాబట్టే విద్యార్థులపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. నిర్మల్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ కూడా చేయలేని నిస్సహాయ స్థితిలో సీఎం ఉన్నారని విమర్శించారు. ఇలాంటి ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రం ఏవిధంగా అభివృద్ధి చెందుతుందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అయితే మరో రూ. 5లక్షల కోట్లు అప్పు చేస్తారన్న ఆయన అధికారంలోకి వచ్చి రాష్ట్రంలోని పేదలందరికీ ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు.. భాజపాకు ఒక్కసారి అవకాశమివ్వండి. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముథోల్ నియోజకవర్గంతో పాటు, రాష్ట్రంలో నిలువనీడలేని పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తాం. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు భాజపా శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. భైంసాలో హిందూ సమాజం భయపడాల్సిన అవసరం లేదు.. భాజపా వారికి అండగా ఉంటుంది” అని బండి సంజయ్ తెలిపారు.

**కేసీఆర్ పతనం ప్రారంభమైంది: కిషన్‌రెడ్డి**


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో సీఎం కేసీఆర్ పతనం ప్రారంభమైందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో.. కేసీఆర్ ఒక్క ఎంపీ సీటైనా గెలుస్తారా? అని ప్రశ్నించారు. వెయ్యి మంది కేసీఆర్‌లు వచ్చినా... వెయ్యి మంది అసదుద్దీన్ ఒవైసీలు వచ్చినా నరేంద్ర మోదీ నాయకత్వాన్ని అడ్డుకోలేరన్నారు. మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమన్నారు. కేసీఆర్ చేస్తున్న అవినీతి కుంభకోణాలపై భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పకుండా దర్యాప్తు చేయిస్తుందన్నారు. సీనియర్ నేతలు ఈటల రాజేందర్, సోయం బాపూరావుతో పాటు పలువురు నేతలు సభలో పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్రతో టిఆర్ఎస్ లో వణుకు
## షర్మిల పాదయాత్రకు కోర్టు అనుమతి పట్ల హర్షం



మధిర రూరల్ నవంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి) ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర తో అధికార టీఆర్ఎస్ పార్టీలో వణుకు ప్రారంభమైనదని వైయస్సార్ తెలంగాణ పార్టీ ఖమ్మం జిల్లా దళిత విభాగం అధ్యక్షులు పార్టీ మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ రిటైర్డ్ సీఐ డాక్టర్ మద్దెల ప్రసాదరావు ఆరోపించారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ చింతకాని ముదిగొండ మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి సామినేని రవితో కలిసి మంగళవారం మద్దెల ప్రసాద రావు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పేదల పక్షాన పోరాడే వారు లేకపోవడంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని స్థాపించడం కోసం ప్రజాప్రస్థానం పాదయాత్ర చేపట్టి 3500 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవినీతిని మరియు ప్రజా వ్యతిరేక విధానాలను వైఎస్ షర్మిల పాదయాత్ర జరుగుతున్న నియోజకవర్గాల్లో ఎండగట్టడం జరుగుతుందన్నారు. దీనిని ఓర్వలేని టిఆర్ఎస్ నాయకులు రౌడీలను గూండాలను రెచ్చగొట్టి షర్మిల పాదయాత్ర బస్సును దగ్ధం చేయటం జరిగిందని అక్రమంగా కేసులు పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు అంతే కాకుండా పాదయాత్రను నిలిపి వేసేందుకు షర్మిలను అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. దీనిని నిరసిస్తూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కోర్టును ఆశ్రయించడంతో వైఎస్ షర్మిల పాదయాత్ర యధావిధిగా నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిందని ఆయన అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా పేదల పక్షాన వైఎస్ షర్మిల పోరాటం చేస్తారని ఆయన తెలిపారు.

## మధిరలో అత్యంత వైభవముగా
## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కావిడి ఊరేగింపు ఉత్సవం



మధిర నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు సుబ్రహ్మణ్య స్మి స్వామి షష్టి సందర్భంగాకన్నులు విందుగా శ్రీ అభయ నాగేంద్ర స్వామి వారి షష్టిసందర్భంగాభక్తులఅభిషేకాలుఅంగరంగ వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంజై వాసవి జై జై వాసవి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంనకు ఉప ఆలయంగా ఉన్న అభయ నాగేంద్ర స్వామి షష్టి సందర్భంగా భక్తులచే ప్రత్యేక అభిషేకాలు తదనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన కావిడి ఉత్సవంను అభయ నాగేంద్ర స్వామి ఆలయం, అమ్మవారి దేవాలయం నుండి రామాలయం వరకు కావిడి ఉత్సవంను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు ప్రత్యేకంగా మహిళా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో అంగరంగ వైభవంగా కావిడి ఊరేగింపు ఉత్సవమును నిర్వహించినారు శ్రీ అభయ నాగేంద్ర స్వామి వారి ఆలయం నందు శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు దాతల సహకారంతో వైభవముగా కళ్యాణం కార్యక్రమాన్ని ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాస చాచా చార్యులు మరియు వారి బృందం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కమిటీ చైర్మన్ కపిల్వాయి జగన్మోహన్రావు మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించారు.

## తంగడపల్లి రోడ్డు ఎదురుగా ఏర్పాటు
## చేసిన బారికేడ్లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



చౌటుప్పల్ నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారిపై తంగడపల్లి రోడ్డు ఎదురుగా ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించాలని వర్తకసంఘం ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వీసం చంద్రారెడ్డి, కార్యదర్శి శ్యామ్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ ధనుంజయ, గుండు శంకరయ్య, కిరాణా సంఘం అధ్యక్షులు శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం రమేష్, ఢిల్లీ మాధవరెడ్డి, క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా బిక్షం, పిల్లలమర్రి అశోక్, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల అధ్యక్షులు గిరికాటి నిరంజన్, ఎర్ర వెంకటేశం, లింగాల లింగం గౌడ్, గట్టు ప్రభాకర్ ,ఉప్పల కృష్ణ, గజ్జల శ్రీనివాస్, అలిసేరు వీరస్వామి, ఎర్రోజు యజ్ఞమాచారి, రుద్ర చంద్రశేఖర్, తూర్పునూరు మల్లేశం గౌడ్ ,బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం: సీఎంఓ వెంకటేశ్వరరావు



బెల్లంపల్లి నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి లోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని సంస్థ ముఖ్య వైద్యాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం సింగరేణి ఏరియా ఆసుపత్రి సందర్శించి ఆయన విలేకరులతో మాట్లాడారు, కోవిడ్ సందర్భంగా మూసివేసిన వార్డులను, యధావిధిగా కొనసాగిస్తామని, వారం వారం వచ్చే స్పెషలిస్ట్ డాక్టర్లను ప్రతిరోజు అందుబాటులో ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేయిస్తానని, కార్మికులను, కార్మికుల కుటుంబ సభ్యులను ఇతర ఆస్పటల్స్ కు రెఫరల్ చేయకుండా స్థానికంగానే వైద్య సహాయం అందించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కార్మికులు ఊహిస్తున్నట్లు ఆస్పత్రిని తగ్గించే ఆలోచన లేదని, రానున్న రోజుల్లో బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ కి మంచి రోజులు వస్తాయని అన్నారు. అనంతరం ఆసుపత్రి వార్డుల్లోనూ, ఆక్సిజన్ ప్లాంట్, మెడికల్ స్టోర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివైసిఎంఓ, రామాల శౌరి, ఫిట్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ, మ్యాట్రిన్ ఎన్, విజయలక్ష్మి, అసిస్టెంట్ మ్యాట్రిన్ అరుణసుందరి, కార్మిక నాయకుడు చిప్ప నరసయ్య, తదితర ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 30 శాతానికి తగ్గకుండా
## 11 వ వేతన కమిటీలో నిర్ణయించాలి

**వినతి పత్రం సమర్పించిన టీబీజీకేస్ నాయకులు**



బెల్లంపల్లి నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: ఢిల్లీలో జరిగే సింగరేణి కార్మికుల 11వ వేతన కమిటీ సమావేశాల్లో 30 శాతానికి తగ్గకుండా నిర్ణయాలు తీసుకోవాలని, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మంగళవారం బెల్లంపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్లలో అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో టీబీజీకేఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ జాతీయ కార్మిక సంఘాల నాయకులు వేతన కమిటీ చర్చల్లో ముప్పై శాతానికి తగ్గకుండా వేతన కమిటీలో నిర్ణయాలు తీసుకోవాలని, లేని పక్షంలో జాతీయ సంఘాలకు వ్యతిరేకంగా, కార్మికుల సహకారంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం ఆసుపత్రి డివైసీఎంఓ కు వినతి పత్రాన్ని సమర్పించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అన్ని వర్గాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో
## ప్రజాస్వామ్యం బ్రతికే ఉందా..? కెసిఆర్

**వై ఎస్ ఆర్ షర్మిల పార్టీ నాయకుల ప్రశ్న**




బెల్లంపల్లి నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: పనులు జరుగలేదంటూ ప్రశ్నిస్తే వాహనాలను తగలబెట్టి, దాడులు చేస్తారా, ఇది దేనికి సంకేతం, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికే ఉందా? అంటూ వైఎస్సార్ షర్మిల పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రశ్నించారు .సోమవారం స్థానిక బాబు క్యాంపు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,మహా ప్రస్థానం పాద యాత్రలో భాగంగా వై ఎస్ శర్మిల రెడ్డి నర్సంపేట నియోజక వర్గంలో ప్రజల బాగోగులు అడిగి తెలుకుని, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఆక్రమాలు, అరాచకాలను, శర్మిల తెరాస పార్టీ ప్రభుత్వాన్ని నిలదీసి అడిగినందుకు, ప్రభుత్వం అవమానాన్ని భరించలేక ఏమి చేయాలో పాలుపోక, నాయకురాలు శర్మిలను అరెస్టు చేసి టిఆర్ఎస్ పార్టీ క వ్యక్తులు రౌడీల్లా, గుండాల్లా ప్రవర్తించి దాడులకు పాల్పడి, బస్సులను దగ్ధం చేసి పాదయాత్ర అడ్డుకోవడం చూస్తే ఈ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం బ్రతికే ఉందా అని ప్రశ్నించక్క తప్పడం లేదని అన్నారు. ప్రజలకోసం ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులు చెయిస్తే , ఇలాంటి దాడులు చేసినందుకు, ప్రజలు , పార్టీ చూస్తు ఉరుకోదని, ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ చిలుక సంతోష్, దార కుమార స్వామి, ఎం డి స్వర్వర్, సాయికిరణ్ ,దర్మపురి శ్రీనాద్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరుల కోసం ధర్నాని విజయవంతం చేయండి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు



బోనకల్ నవంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి , సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు మధిర నియోజక వర్గ స్థాయి పరిధిలో న తెలంగాణలో రైతు సోదరులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ధరణి , రైతు రుణమాఫీ,రైతు భీమా, పోడు భూములు, ధాన్యం, మిరప, పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరుతూ రైతు సమస్యలపై ధర్నా కార్యక్రమము బుధవారం ఉదయం 10.30ని.లకు మధిర మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు మండల రైతు సోదరులను కోరారు.కావున మధిర నియోజక వర్గ 5 మండలాల రైతులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుచున్నాము.

## రెండేళ్ల నుంచి చెబుతున్న పట్టించుకోవడం లేదు: అల్లంపాటి అనంత రాములు ఆవేదన



తల్లాడ, నవంబర్ 29 (ప్రజా పాలన న్యూస్): తమ ఇంటి సమీపంలో పాడుబడ్డ బావిని పూడ్చమని గత రెండేళ్లుగా చెబుతున్నా పంచాయతీ అధికారులు, పాలకవర్గం పట్టించుకోవటం లేదని తల్లాడకు చెందిన అల్లంపాటి అనంతరాములు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటి సమీపంలో పాడుబడ్డ బావి ఉండటంతో మురికి నీరు చేరి దుర్వాసనతో దోమలు వృద్ధి చెంది అంటురోగాలు వస్తున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ అధికారులకు పాలకు వర్గానికి ఎన్నిసార్లు చెప్పినా తూతూ మంత్రంగా పనులు చేస్తూ వదిలేస్తున్నారని గ్రామసభలో అధికారులను నిలదీశారు. ఎన్నిసార్లు గ్రామసభలో ఈ విషయాన్ని చెబుతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాను ఆయన తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: మున్సిపల్ చైర్మన్ మొండితోక లత



మధిర రూరల్ నవంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి) ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కమిషనర్ అంబటి రమాదేవి కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డులో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి సీజనల్ వ్యాధులు దరి చేరవన్నారు. రహదారులపై చెత్త వేయవద్దని మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త బండి వచ్చినప్పుడు ప్రజలు చెత్త వేయాలన్నారు. రహదారులపై చెత్త వేస్తే జరిమానా విధిస్తామని వారు తెలిపారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు అందరూ సహకరించాలని వారు కోరారు. ప్రజలు పాలకమండలి సహకారంతో మధిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు మేనేజర్ రవీందర్ మున్సిపల్ ఇన్చార్జీలు సిబ్బంది పాల్గొన్నారు.

## బేడ బుడగజంగాలకు దళితబంధు వర్తింపజేయాలి: పస్తం గంగరాములు



చౌటుప్పల్ నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని బేడ బుడగజంగాలకు కూడా వర్తింపజేయాలని మునుగోడు నియోజకవర్గ బేడా బుడగజంగాల అధ్యక్షుడు పస్తం గంగరాములు మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగరాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటినిర్మాణం కోసం 3లక్షలు నిధులు కేటాయిస్తున్న పథకంలో బుడగ జంగాలను కూడా ఎంపిక చేయాలని కోరారు. బేడా బుడగ జంగాల సంఘానికి స్థలం,భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.

# యన్.టి.ఆర్.జిల్లా పార్స్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు







(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ **కటికల.శివభాగ్యారావు** మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉపయోగం లేని రిజర్వేషన్లు మనకు అవసరమా? ఎస్ సి, ఎస్ టి, బిసి, మైనార్టీ లలో సంఘాల నాయకులుగా ఎదిగిన వారిని పదవులు ఆశ చూపి,మనలో వున్న రాజకీయ చైతన్యాన్ని నిర్వీర్యం చేసి,రాజ్యాధికారం రాకుండా చేసి మనలను మనుష లుగా కాకుండ ఓటుగానే చూస్తున్నారు,ఇప్పటికీ అనేక కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయింది,కాబట్టి బహుజన రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ప్రకటించబోయే రాజకీయ వేదిక ద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ గారు సూచించిన విధంగా ప్రత్యేక నియోజక వర్గాలు సాధించి ఐదు లక్షలు జనాభా వున్న ప్రతీ కులానికీ రాజకీయ ప్రాతినిధ్యం ఇచ్చి అందరూ చట్టసభలలో వుండే విధంగా జరగాలంటే బహుజన రాజ్యాధికారం సాధించాలి.

**జె.బి.రాజు మాట్లాడుతూ**

దేశం సంక్షేమంగా వుండాలంటే బహుజన రాజ్యాధికారం తోనే సాధ్యమౌతుందన్నారు.బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ తన కుటుంబాన్ని,తన ఆరోగ్యాన్ని త్యాగం చేసి మనకు అనేక అవకాశాలు కలిగే విధంగా మహోన్నతమైన రాజ్యాంగాన్ని మన దేశానికి అందిస్తే ,, దానిని అమలు పరచ కుండా , ఓటు రాజకీయాలు ను నోటు రాజకీయాలు గా చేసిన మనువాద వివాదాన్ని తిప్పికొట్టి ,రాజ్యాంగం వున్నది వున్నట్లుగా అమలు జరగాలంటే బహుజన రాజ్యాధికారం తప్పనిసరిగా సాధించాలని,మనము రాజకీయ బానిసత్వం నుండి విముక్తి పొంది, స్వేచ్ఛాయు తమైన పరిపాలనలో మనం జీవించాలంటే మనకు రాజకీయ అధికారం అవసరమని,అందుకు వివిధ సామాజిక వర్గాలలో వున్న మనలాంటి నాయకులుము అందరం కలసి బహుజన రాజ్యాధికారం సాధించాలని పిలుపు నిచ్చారు.జడ్జీ లు దేవుళ్ళు అయితే లాయర్లు పూజారులా అని కురగంటి హనుమంతురావు ప్రశ్నించారు.న్యాయ పరమైన విషయాలులో కోర్టు లలోఎంతవరకు పేదలకు అందవలసిన న్యాయం అందుతుందని, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి" ఆశయాలు,,బహుజన రాజ్యాధికార ఆవశ్యకత, రాజ్యాంగం ముఖ్యఉద్దేశ్యం.మొదలగు అంశాల పై కురగంటి హనుమంతురావు సామాజిక చైతన్య గీతాలు వినిపించారు.

యన్.టి.ఆర్.జిల్లా పార్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులు

1,తట్టి.అర్జున రావు, 2,గాడిపర్తి.ధన్వంతరరావు., 3,యస్.కె.అబ్దుల్ రజాక్.,4,యమ్.ఎ.రజాక్., 5,సి.హెచ్.సాంబశివరావు. , 6,గుంటుపల్లి.ఉమామహేశ్వరరావు ,7,దాసరి.కేశవరావు. ,8,జిక్కా.గురుమూర్తి. 9,నరసింహరావు,10,పిక్కిలి.గోపాల్. వీరిని అడ్వైజరీ కమిటీ సభ్యులు గా నియమించినట్లు పార్స్ నేషనల్ ఛైర్మన్ డాక్టర్ కటికల .శివభాగ్యారావు తెలిపారు.ఈ సందర్భంగా పార్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ,విజయ విద్యా సంస్థల చైర్మన్ తట్టి అర్జునరావు ను పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ కె శివ భాగ్య రావు, ఏపీ స్టేట్ ఇన్చార్జి గూడూరు సీతామహాలక్ష్మి, స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు తదితరులు అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమం లో జె.బి.రాజు,పార్స్ ఎ.పి.ఇన్ చార్జ్ గూడూరి సీతామహాలక్ష్మీ,పార్స్ స్టేట్ సెక్రటరీ నమ్మి.అప్పారావు, విజయా మెడికల్ ఇన్ స్ట్యూటస్ డైరక్టర్ తట్టె.అర్జున రావు,మీడియా ఎ.పి.ఇన్ చార్జ్ గురజాల. శ్రీనివాసరావు, పార్స్ ఎ.పి.యన్.జి.ఒ.కార్యదర్శి పిల్లి.రాజు.బి.సి నాయకులు గాడిపర్తి.ధన్వంతరీ,అబ్దుల్ రజాక్,దానాగౌడ్,హనుమంతరావు,గంగాధర్,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.













## ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేయాలి.వైరా ఏసిపి రెహమాన్




మధిర నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేయాలని వైరా ఏసిపి రెహమాన్ పోలీసులకు సూచించారు. మంగళవారం వార్షిక తనిఖీలలో భాగంగా మధిర టౌన్ పోలీస్ స్టేషన్ మరియు మధిర సర్కిల్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పలు రికార్డులను, ఫైళ్లను, కేసులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా స్టేషన్ పరిసర ప్రాంతాలన్నీ కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం ఎన్నో కఠిన సవాళ్లు ఉన్నాయని తదనుగుణంగా పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఏ విధంగా విధులు నిర్వహించాలో అనే దానిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మధిర సీఐ మురళి టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించి, ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

### బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ డిమాండ్



చేవెళ్ల, నవంబర్ 29(ప్రజాపాలన):తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి చెల్లించాలని చేవెళ్ల మండల బీజేవైఎం అధ్యక్షులు పత్తి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం చేవెళ్ల మండల కేంద్రంలో రాష్ట్రంలోని ఉద్యోగ నియామకాలు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ పిలుపుమేరకు చేవెళ్ల మండల తాసిల్దార్ కు బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.పత్తి సత్యనారాయణ మాట్లాడుతూ....నీళ్లు, నిధులు నియామకాల కోసం విద్యార్థులు, తెలంగాణ సంబంధ వర్గాలు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సరైన ఉద్యోగ నియామకాలు జరపలేదు.ఉద్యోగ నియామకాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం,నిరుద్యోగ భృతి చెల్లిస్తానని హామీ ఇచ్చిన కానీ వాటి అమలులో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.ఉద్యోగ నియామకాలు చేపడతామంటూ నోటిఫికేషన్లను జారీ చేసి దాదాపు సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు ఏ ఒక్క ఉద్యోగం నియామకం జరగలేదు. నియామకాల జాప్యం వల్ల నిరుద్యోగులు,విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో ప్రవేటు హాస్టల్లో ఫీజులు కట్టలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ నియామకాలు నిరుద్యోగ భృతి ఒక్కరికి 3016ఐ48౹144768 ఇవ్వాలని కోరుతున్నాం లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి భాస్కర్ ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్ అంజన్ యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ బండారి శేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,రవీందర్ ,రామకృష్ణ,రంజిత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 29 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన 7గురు విద్యార్థులు "రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్" పోటీలకు ఎంపికైన సందర్భంగా విద్యార్థులను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రేమ్ కుమార్ లు మంగళవారం సన్మానించారు. జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో వివిధ విభాగాల్లో ప్రథమ బహుమతి పొందిన ఈ.నవిత, సెండె సాద్విక, మౌల్కర్ సాహితి, కృష్ణవేణి, ఈ.శిరీష, ఆర్.ఎస్.కృష్ణ, మహిమ ప్రసన్న లు రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ 5 నుండి 8వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరుపున పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ తో పాటు, వైఎస్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, సభ్యులు తిరుమల, లావణ్య, పాల్గొన్నారు.




Sub-అసెంబ్లీ నియోజక వర్గం ఓనర్-Reg

అంబేడ్కర్ టీవీ ఛానల్‌లో ఒక నియోజక వర్గానికి ఓనర్ కావాలి అంటే 100 మందితో ఒక్కొక్కరు 20వేల రూపాయల చొప్పున షేర్స్ తీసుకొనేటట్లు చేయగలిగితే వారిని అసెంబ్లీ ఓనర్‌గా ప్రకటించబడును. వారి షేర్స్ 5 సంవత్సరములకు Double అవుతుందని హామీ ఇస్తూ ఒప్పంద పత్రం ఇస్తున్నాం. ఆ నియోజకవర్గ వార్తలపై హక్కులు Free గా ఇస్తున్నాము.

ఈదేశం బాగుండాలని కోరుకొనే అన్ని కులాలు వారు అర్హులే.

అంబేడ్కర్ ఆశయం నెరవేర్చటమే మా ధ్యేయం.

మీరు కూడా ఓనర్ కండి
అంబేడ్కర్ ఆశయాన్ని నెరవేరుద్దాం?..

డాక్టర్. కె. శివభాగ్యారావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్, PARS

# ప్రజాపాలన


సంపాదకీయం

బుధవారం 30, నవంబరు 2022


## విశ్వగురువుకు విషమ పరీక్ష!

ప్రపంచానికి విశ్వగురువుగా దేశం మారిపోతోందని వినటానికి మనం బాగా అలవాటు పడిపోయాం. మన కుటుంబ విలువలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక చింతన, ప్రకృతి వైద్యం, గణిత మేధ, యోగ, పొదుపు గుణం, విదేశీ గడ్డపై ఒదిగి ఎదిగే అణకువ... ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా పెరిగిపోతూనే ఉంటుంది. ఇవన్నీ విశ్వగురువు పాత్రకు అవసరమైనవే! జాతి అస్తిత్వానికి గొప్పతనాన్ని ఆపాదించుకునే ఇలాంటి విషయాలు అన్ని దేశాల్లోనూ ఉన్నాయి. అంతర్జాతీయంగా మన గురించి గొప్పగా ప్రచారం అవుతున్న ఈ లక్షణాలు నాణేనికి ఒకవైపు మాత్రమే. రెండో వైపు చూస్తే మనం అంతర్గతంగా నిగ్గుతేల్చుకోవల్సిన విషయాలు ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతున్నాయి. కులాల స్థితిగతులు, జనాభా లెక్కలు ఆధారంగా అధికారంలో సముచిత వాటా కోసం పెరుగుతున్న డిమాండ్లను ఎలా పరిష్కరించాలో తెలియని సందిగ్ధంలో విశ్వగురు దేశం ప్రస్తుతం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కులాతీత, మతాతీత రాజ్యాంగాన్ని మనం రూపొందించుకున్న మాట నిజమే. ఎంత గొప్ప రాజ్యాంగమైనా అనర్హులచేతిలో పడితే అధోగతి తప్పదని అంబేడ్కర్ రాజ్యాంగ పరిషత్తులోనే వ్యాఖ్యానించారు. శతాబ్దాలపాటు రాజ్యమేలిన కులవ్యవస్థ, బ్రిటీషు పాలనలో పెరిగిన మతవాద విభజన ధోరణుల స్థానంలో వ్యక్తి శక్తిసామర్థ్యాలను గౌరవించి గుర్తింపునిచ్చే సమాజం ఏర్పాటన్నది రాజ్యాంగ ప్రధాన లక్ష్యం. దీనికి గండిపడటం రెండో సాధారణ ఎన్నికల నాటికే మొదలైంది. ఎన్నికల్లో కులాల బలాలనుబట్టి టిక్కెట్లను కేటాయించటం, కుల పెద్దలను మచ్చిక చేసుకుని గంపగుత్తగా ఓట్లను పొందటం చూసి 1960ల్లోనే సామాజిక శాస్త్రవేత్తలు కంగుతిన్నారు. అప్పటినుంచి ఇప్పటి దాకా కులం నిర్వహిస్తున్న పాత్ర గురించి మహామహులనదగిన వారు ఎన్నోచోట్ల లోతైన పరిశీలనలు చేశారు. గ్రామాలు, జిల్లాలు, ప్రాంతాల వారీ పోకడలను ఎన్నిటినో వెలుగులోకి తెచ్చారు. ఆ పరిశీలనల తర్వాత చాలామంది సామాజిక శాస్త్రవేత్తలు కులం పాత్రలేని ఎన్నికలను, రాజకీయాలను భారత్ లో ఊహించలేమన్న నిర్ణయానికి వచ్చేశారు. పరస్పరం పైచేయి సాధించటానికి పెనుగులాడే కులాల వల్లే మన దేశంలో ప్రజాస్వామ్యం మనగలుగుతోందనీ, కులాలకు అతీతంగా ఏదో ఒక అతివాద భావజాలం చుట్టూ రాజకీయాలు పూర్తిగా కేంద్రీకృతమై ఉంటే మనం ఎప్పుడో నియంతృత్వంలోకి జారుకునే వాళ్లమని సూత్రీకరణలు చేశారు. ఈ సూత్రీకరణల మంచిచెడులు ఎలా ఉన్నప్పటికీ కులాల జనాభా ఆధారంగా విద్య, ఉద్యోగాల్లో, చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్లు బాగా ఊపందుకుంటున్నాయి. వీటికి తోడు ఇస్లాం%--%, క్రైస్తవంలోకి మారిన దళితులకు ఎస్సీ కేటగిరిలో రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండు చాలాకాలం కిందటే మొదలైంది. సుప్రీంకోర్టులో పిటీషన్లు పడ్డాయి. ఈ సమస్యపై స్పష్టమైన వైఖరిని వెల్లడించాల్సిన పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి ఏర్పడింది. తొలుత పరస్పరం పొసగని ప్రస్తావనలు చేసినప్పటికీ చివరికి మాత్రం తన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాల్లోని దళితులకు తప్ప అన్య మతాల్లోకి మారిన వారికి ఎస్సీల కింద రిజర్వేషన్లను ఇవ్వటం సమ్మతంకాదని తేల్చి చెప్పింది. కాంగ్రెస్ హయాంలో ఏర్పాటైన జస్టిస్ రంగనాథ్‌మిశ్రా కమిషన్ దళిత ముస్లింలు, క్రిస్టియన్లకు ఎస్సీ కేటగిరిలో రిజర్వేషన్లు ఇవ్వొచ్చని సూచించింది. మతం మారిన దళితుల సామాజిక స్థాయి దుర్భరంగానే ఉందనీ విద్య, ఉద్యోగాల్లో పెద్ద మెరుగుదల లేదని పేర్కొంది. సామాజికంగా వారి పట్ల చిన్నచూపు కొనసాగుతోందని చెప్పింది. మత మార్పిడులపై ఎప్పటినుంచో కఠినంగా ఉన్న బీజేపీ ఆ సిఫార్సులను అప్పట్లోనే తీవ్రంగా వ్యతిరేకించింది. కానీ ఆనాడు ఉన్నది ప్రతిపక్షంలో. ఇప్పుడున్నది అధికార పీఠంపై. అధికారంలో ఉన్నప్పుడు అనేక కోణాలు కనపడతాయి. రాజకీయ లాభనష్టాల తూనికలు ఉంటాయి. అందుకే సమస్యలోని సంక్లిష్టతను అంచనా వేసుకుని విషయాన్ని ఆమూలాగ్రంగా పరిశీలించటానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి బాలకృష్ణన్ నేతృత్వంలో కమిషన్ వేసింది. దళిత ముస్లిం, క్రిస్టియన్ల సామాజిక పరిస్థితులను పరిశీలించటానికి సైద్ధాంతికంగా వ్యతిరేకత ఉన్నప్పటికీ కొన్ని వాస్తవాలను ప్రభుత్వం అంగీకరించాల్సి వచ్చింది. దళితుల అణచివేత హిందూ సామాజిక వ్యవస్థలో అంతర్భాగంగా ఉందని పేర్కొంది. ఇతర మతాల్లో ఈ పరిస్థితి ఉందని చెప్పలేమని వ్యాఖ్యానించింది. ఒకవేళ ఉన్నా నిరూపించటం సాధ్యం కాదని పేర్కొంది. మత మార్పిడులు వందలేళ్ల నుంచి జరుగుతున్నాయనీ ఏదో కాలావధిని పెట్టుకుని అన్యాయాలను పరిశీలించటం అసాధ్యమని స్పష్టం చేసింది. మరోవైపు రిజర్వేషన్ల కోసం డిమాండ్ చేస్తున్న వారి వాదనల్లో కొత్తదనం ఏదీ లేదు. సామాజిక వెలివేతలు, చిన్నచూపులు, అధ్వాన పరిస్థితులు ఆధారంగా రిజర్వేషన్లను కల్పించారు కాబట్టి వాటి కింద ఇంకా నలిగిపోతున్న దృశ్యాలు దేశమంతా ఉన్నాయని వాదించారు. ఈ వాదనను బలపరిచే లోతైన స్టడీలు చాలానే ఉన్నాయి. కొత్త కమిషన్ వేశారు కాబట్టి వాటిని ఇప్పుడు పట్టించుకునే అవకాశాల్లేవు. ఒక విషయం మాత్రం స్పష్టం. ఏ మతంలోకి మారినా రిజర్వేషన్లు భద్రంగా కొనసాగుతాయనుకుంటే మార్పులు అనూహ్యంగా జరగొచ్చు. విశాల సమూహంలో సమాన గౌరవం, సమాన గుర్తింపు కోసం మనిషిలోని తహతహ ఈనాటిది కాదు. ఈ తహతహే చరిత్రలో అనేక సామాజిక ఉద్యమాలకు ఊతమైంది. ఈ తహతహ ఎక్కడ తీరుతుందని అనుకుంటే అక్కడికి మానవ ప్రవాహాలు చేరుకోవటం సహజం. ఇదొక విశ్వజనీన మానవ స్వభావం. అందుకే మతం మార్పిడులకు దోహదం చేసే పరిస్థితుల్లో పరివర్తన తేకుండా గౌరవం, గుర్తింపు కోసం అట్లా మారితే రిజర్వేషన్లను ఉండవని ధీమాగా చెప్పే పరిస్థితి ఎల్లకాలం ఉండదు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లల్లో ఊహించని డిమాండ్లు ఇప్పుడెన్నో చూస్తున్నాం. కులాల మధ్య ఇంత పోటీని ఆనాడు ఊహించిన వారి సంఖ్య చాలా స్వల్పం. అభివృద్ధి పరుగులు తీస్తే కులం బక్కచిక్కిపోతుందని ఆనాడు అనుకున్నారు. జరుగుతున్నది పూర్తిగా భిన్నం. పదేళ్లకు ఒకసారి కులాల లెక్కలు తీసి బ్రిటీష్ పాలకులు పెద్ద తప్పు చేశారని వాదించే సామాజిక శాస్త్రవేత్తలు చాలామంది ఉన్నారు. కుల భావనలు పెరగటానికి, కులాల మధ్య పోటీకి ఆనాటి ఆ లెక్కలే కారణంగా చెప్పే సిద్ధాంతాలు చాలానే ఉన్నాయి. ఒకటి మాత్రం నిజం. బ్రిటీష్ పాలకులు మనల్ని ఒక జాతిగా ఎప్పుడూ భావించలేదు. జాతీయతా భావం బలంగా ఏర్పడటానికి కావాల్సిన ఒకే భాష, ఒకే సంస్కృతి, ఉమ్మడి చారిత్రక వారసత్వం, ఏక ప్రాదేశిక విధేయత.. వీటి నుంచి ఉమ్మడిగా పొందే నిరంతరాయ ఉత్తేజం మనకు లోపించిందనే వాళ్లు భావించారు. బహు కులాలు, జాతులు, మతాల సమూహంగానే భారతీయ గడ్డను గణించారు. మత, కుల పరమైన రిజర్వేషన్లను వారు ఆ దృష్టితోనే ప్రవేశపెట్టారు. ప్రత్యేక వర్గాలు మాత్రమే ఓటు వేసే ప్రత్యేక నియోజకవర్గాలను ఆ ఆలోచనతోనే ఏర్పాటు చేశారు. బ్రిటీష్ పాలన ఎన్నడో ముగిసింది. వాళ్లు సృష్టించిన విభజన గీతలు మాత్రం ఇంకా చెదరిపోలేదు. అందుకే 75 ఏళ్ల తర్వాత కూడా కులాల లెక్కలు తేల్చాలనే డిమాండ్ బలపడుతోంది. లెక్కలు తేల్చటం కష్టం కాదు. ఆ లెక్కలతో ఎలాంటి సామాజిక వ్యవస్థను నిర్మిస్తామన్నది పెద్ద ప్రశ్న.

# భారతీయతకు 'చరిత్ర' గ్రహణం



మొగల్ సామ్రాజ్యాధిపతులపై విజయం సాధించిన వారిలో అసోం మహావీరుడు ఒకరు ఉన్నారన్న విషయం ఎంత మందికి తెలుసు? లచిత్ బర్ఫుకన్ గురించి నేను ప్రస్తావిస్తున్నాను. అసోంలోని సరాయిఘాట్ వద్ద జరిగిన యుద్ధంలో ఔరంగజేబ్ నేతృత్వంలోని మొగల్ సేనను ఆయన నిలువరించి పలాయనం చిత్తగించేలా చేసిన లచిత్ ను మన చరిత్రకారులు సైతం విస్మరించారు. మన పాఠ్య పుస్తకాల్లో ఆయన గురించి చాలా కాలం వరకు ప్రస్తావన లేదు. ఆ మహావీరుడి గురించి పాఠ్య పుస్తకాల్లో నమోదు చేయాలని, లచిత్ దివస్ ను ఏటా నవంబర్ 24న జరుపుకుని ఆ రోజు సెలవు ప్రకటించాలని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతే నిర్ణయించారు. ఇదే విషయాన్ని గత వారం లచిత్ బర్ఫుకన్ 400వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. 'వలస పాలన హయాంలో భారత చరిత్రను వక్రీకరించారని, కొన్ని దశాబ్దాల పాటు మనలను దోపిడీ చేసిన, హింసించిన వారి గురించే చిత్రించారు కాని మన పోరాట యోధుల విజయాలు, త్యాగాలు, మన సంప్రదాయాల గురించి మన చరిత్రలో ప్రస్తావించలేదు' అని ప్రధానమంత్రి అన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా మన పాలకులు వలస వాద ఎజెండాను మార్చలేకపోయారని, మొగల్స్, బ్రిటిష్ వారు చెప్పిందే మనం నమోదు చేశామని ఆయన వాపోయారు. 'ఒక జాతి తన నిజమైన చరిత్ర గురించి తెలుసుకుని దాని అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని సరైన పంథాలో నడిచినప్పుడే భవిష్యత్ కు భవ్యమైన మార్గం ఏర్పడుతుందని' ప్రధానమంత్రి చెప్పిన మాటల్లో ఎంతో వాస్తవం ఉన్నది. మొగల్ చక్రవర్తులు, బ్రిటిష్ వారి కాలంలో ఎంతో మంది భారతీయులు మాతృభూమి కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాలను నమోదు చేసే విషయంలో మన చరిత్రకారులు, విద్యావేత్తలు పక్షపాతంతో వ్యవహరించారు. ఈ చరిత్రను తిరగరాసి వక్రీకరణలను తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ప్రయత్నిస్తోంది. మన దేశంపై దాడులు చేసిన మొగల్ పాలకులను కీర్తించేందుకే ప్రస్తుత చరిత్ర పుస్తకాలు పరిమితమయ్యాయనిబీ మౌర్యులు, గుప్తులు, చోళులు, పాండ్యులు తదితర రాజులు నిర్వహించిన మహోన్నత పాత్ర గురించి అవి పెద్దగా ప్రస్తావించలేదని అనేకమంది చరిత్రకారులు పార్లమెంటరీ కమిటీకి తెలిపారు. బ్రిటిష్ వలస పాలనా కాలం నుంచే మన చరిత్ర ప్రారంభమయినట్లు చెప్పడం మన చరిత్రకారులకు అలవాటైపోయింది. 1200 సంవత్సరాల క్రితం జరిగిన దాడుల గురించి కూడా మనం చూడాల్సి ఉన్నది. భారత చరిత్ర అన్ని కాలాల్లో మన జాతీయ పోరాట యోధుల గురించి నిష్పాక్షిక ప్రస్తావన అవసరమని ఎన్.సి.ఆర్.ఆర్.టి మాజీ డైరెక్టర్ రాజ్ పుట్, భారతీయ శిక్షా మండలి ప్రతినిధులు సైతం అభిప్రాయపడ్డారు. దురదృష్టకరమేమంటే స్వాతంత్ర్యం తర్వాత కొన్ని దశాబ్దాల పాటు వామపక్షీయులు దేశంలోని అనేక సంస్థల్లో చొరబడి వారి సిద్ధాంతాలకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను ప్రభావితం చేసిన విషయం స్పష్టంగా కనపడుతోంది. చరిత్రలో ఏ పరిణామాన్ని చేర్చాలి, ఏ పరిణామాన్ని వదిలేయాలి, ఏ పరిణామానికి తక్కువ ప్రాధాన్య మీయాలన్న విషయంలో వీరు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అందుకే చరిత్రను నిష్పాక్షికంగా తిరగరాసే ప్రయత్నం ఇప్పుడు ప్రారంభమైంది. కేవలం పాఠ్యపుస్తకాల్లో సరైన చరిత్ర గురించి నమోదు చేస్తే సరిపోదు. ప్రజల మనసుల్లో చరిత్రకు సంబంధించిన వాస్తవాలు బలంగా నమోదు కావాలంటే ఆ నాటి వీరపురుషుల విగ్రహాలను, స్మారక మందిరాలను నిర్మించడం, సంబంధిత ప్రాంతాల, భవనాలను పేర్లను మార్చడం కూడా అవసరం. అందుకే బిర్సా ముండా, లచిత్ బర్ఫుకన్ నుంచి సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ వంటి మహాపురుషుల విగ్రహాలను మోదీ ప్రభుత్వం నెలకొల్పింది. అంబేడ్కర్ కు కాంగ్రెస్ హయాంలో జరిగిన అన్యాయాన్ని గమనించి ఆయనకు సముచిత స్థానం లభించేందుకు అనేక చర్యలు చేపట్టింది. మౌర్య సామ్రాజ్యం 137 సంవత్సరాలు, గుప్తుల సామ్రాజ్యం 230 సంవత్సరాలు, దక్షిణాదిన మూడు సామ్రాజ్యాలు బుద్ధుడి కాలం నుంచి దాదాపు 1500 సంవత్సరాలు సాగాయని మన చరిత్ర విద్యార్థులకు వివరంగా చెప్పారా? ఇంతెందుకు అసోంలో అహోం సామ్రాజ్యం 1228 నుంచి 1826 వరకు 598 సంవత్సరాలు సాగిందని, ఆ కాలంలో స్త్రీలు కూడా రాజ్యపాలనలో కీలక పాత్ర పోషించారని, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వారిని తుడిచిపెట్టారని మన విద్యార్థులకు ఆనాటి ఘటనల గురించి కళ్లకు కట్టినట్లు వివరించారా? 'భారతదేశంలో ఉన్నది మరెక్కడా లేదు, ఇక్కడ లేనిది కూడా మరెక్కడా లేదు' అని మహాభారతం ఉద్ఘోషించింది. మరి ఈ వేదభూమి గురించి, దాని అద్భుత సంస్కృతి గురించి మన చరిత్రకారులు ఎందుకు సమగ్రంగా వివరించలేదు? విశిష్టమైన, అఖండమైన, అద్వితీయమైన భారతీయ సంస్కృతి గురించి అర్థం చేసుకోకుండా భారతదేశ చరిత్రను విశ్లేషించడం సాధ్యమా? భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను కూడా సమగ్ర దృష్టితో అర్థం చేసుకోవాలి కాని ఒక సంకుచిత దృక్పథంతో కాదు. ఈ సందర్భంలో ఇటీవల రాహుల్ గాంధీ వీరసావర్కార్ గురించి చేసిన వ్యాఖ్యలు ఆయన హ్రస్వ దృష్టికి నిదర్శనం. ఒక కుటుంబ రాజకీయ ప్రయోజనాల రీత్యా మహాపురుషుల గురించి అంచనా వేయడం సరైంది కాదు. వీరసావర్కార్ విద్యార్థి దశలోనే పూణేలోని ఫెర్గూసన్ కళాశాలలో ఉండగా 'అభినవ్ భారత్ సొసైటీ' అనే సంస్థను ప్రారంభించారు. లండన్ లో ఉండగా విప్లవ పద్ధతుల్లో స్వాతంత్ర్యం సాధించేందుకు కృషిని ప్రారంభించారు. రాహుల్ ముత్తాత జవహర్ లాల్ నెహ్రూ రాజకీయాల్లో ప్రవేశించకముందే 1910లో వీరసావర్కార్ ను బ్రిటిష్ వారు అరెస్టు చేశారు. భారతదేశం తీసుకువస్తుండగా నౌకలోంచి దూకి పారిపోయే ప్రయత్నం చేసి అరెస్టు అయ్యారు. ఆయనకు 50 ఏళ్ల జైలు శిక్ష విధించి అండమాన్ కు పంపారు. వీరసావర్కార్ అండమాన్ నికోబార్ లోని సెల్యులార్ జైలులో 11 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షను అనుభవించారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను సైద్ధాంతిక విభేదాల పేరిట రాహుల్ గాంధీ విమర్శించడం సరైనదా? నిజానికి బ్రిటిష్ వారితో స్నేహం చేసింది కాంగ్రెస్ నేతలే. 'మీరు భారతదేశాన్ని వదిలిపెట్టండి కాని మీ సైన్యాన్ని ఇక్కడే ఉంచండి' అని 1942లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ వార్ధా సదస్సులో చేసిన తీర్మానాన్ని సావర్కార్ బహిరంగంగా విమర్శించడం వాస్తవం కాదా? భారత దేశాన్ని ముక్కలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి అఖండ భారత్ ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చిన విషయం సత్యం కాదా? బిజెపి చరిత్రను మత ప్రాతిపదికన చిత్రించాలనుకోవడం లేదు. చరిత్రను సమగ్రంగా చిత్రించాలని భావిస్తోంది. మొగల్ చక్రవర్తులు, బ్రిటిష్ వారు ఇరువురూ భారతదేశంపై ఇతర దేశాలనుంచి దండయాత్రలు చేసినవారే. వారిని ఎదుర్కొన్న భారత వీరుల త్యాగాలను నమోదు చేయాలని బిజెపి భావిస్తోంది. కాంగ్రెస్ నేతల త్యాగాలను సైతం బిజెపి విస్మరించడం లేదు. అదే సమయంలో అహోం యోధుడు లచిత్ బర్ఫుకన్ నుంచి వీరసావర్కార్ దాకా అందరి త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలి. భారతీయతే బిజెపి నిజమైన సిద్ధాంతమన్న విషయం కుహనా మేధావుల ప్రభావంలో ఉన్న రాహుల్ గాంధీకి ఆయన జీవితకాలంలో అర్థం కాదు.

# సామాజిక ఉద్యమ పితామహుడు సమధర్మ వేగుచుక్క మహాత్మా ఫూలే



ఎందరో మేధావులకు నిలయం భారతదేశం. బానిసత్వంతో మగ్గుతున్న ఈ దేశం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేసిన సంగతి తెలిసిందే. అట్టడుగు వర్గాల కోసం, కులపిచ్చిని రూపుమాపేందుకు, అందరూ సమానులే అంటూ అగ్ర కులాలపై పోరాటం చేసిన మేధావులెందరో మన దేశంలో ఉన్నారు. వారిలో బుద్ధుడు, మహావీరుడు, కబీర్ దాస్, జ్యోతిరావు పూలే, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి వారు ముందు వరుసలో ఉంటారు. వీరంతా నాటి సమాజ పురోగతి కోసం ఉద్యమిస్తూనే బ్రతికారు. వీరిలో నిమ్నకులం నుంచి పుట్టి ఎందరికో ఆదర్శంగా నిలిచిన ధీరుడు జ్యోతిరావు ఫూలే. "విద్య ద్వారా సముపార్జించిన టువంటి జ్ఞానం ఎవరి దగ్గర ఉంటుందో వారు ఈ విశ్వాన్ని శాసిస్తారు" అని 1848 వ సంవత్సరంలో మహాత్మా జ్యోతిబా పూలే చెప్పాడు. "ఉత్పత్తి సాధనాలు ఎవరికైతే అజమాయిషీ ఉంటుందో వారు ఈ ప్రపంచాన్ని శాసిస్తారు" అని కారల్ మార్క్స్ 1850 లో చెప్పారు. కానీ ప్రపంచ వ్యాప్తంగా మార్క్స్ కున్న ప్రచారం పూలేకు జరగలేదు. పుట్టింది వెనుకబడిన కులంలో అయినా దేశానికి దిశ నిర్దేశం చేసే స్థాయికి ఎదిగాడు మన జ్యోతిరావు ఫూలే. ఇంత టెక్నాలజీ, చదువులు వచ్చినా కానీ కులగజ్జితో జాలి, దయ లేకుండా ఈ రోజుల్లో కూడా ప్రాణాలు తీస్తున్న ఘటనలను ఎన్నో చూస్తూనే ఉన్నాం. అట్లాంటిది ఒక వర్గం ఇంకో వర్గంపై ఆధిపత్య పోరు చేస్తున్న సమయంలో పరిస్థితులను మనం ఊహించగలమా ?ఆ సమయంలో కూడా భయం కానీ , బెరుకు గానీ లేకుండా.. నిమ్న జాతికోసం దేనికైన తెగించేందుకు సిద్ధమైన మహోన్నత వ్యక్తి పూలే.ఆ రోజుల్లో నిమ్నకులాలను, బడుగు బలహీన వర్గాలను మనుషులుగా చూసేవారు కాదు. వారిని అడుగడుగున నిలువు దోపిడి చేస్తూ.. అవమానిస్తూ.. సమాజాన్ని తమ గుప్పెట్లో పెట్టుకునేవాళు అగ్ర కులాలకు చెందిన కొంత మంది. అలాంటి అగ్రకులాలకు చెందిన మూరు?ల ఆటలకు అడ్డుకట్ట వేసేందుకు పూనుకు న్నాడు మన పూలే. కులం పేరుతో పీడించబ డుతున్న వారందరికి ఆయన ఓ దేవుడు. ఆ రోజుల్లో ఆచారాలు, సంప్రదాయాలు, ధర్మం, నీతి సూత్రాలు అంటూ సమాజాన్ని తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం అప్పటి బడా కులాలది. వారితో పోరాటం చేసి.. బడుగు, బలహీన వర్గాల్లో మార్పును తీసుకొచ్చాడు ఫూలే. జ్యోతిరావు గోవిందరావు పూలే అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు. ప్రపంచానికే జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శం అని చెప్పవచ్చు. పూలే విద్య వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు. కుల, మత రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారు. సమాజం విద్యా పరంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి అవుతుందని ఆశించారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం పూలే పని చేశారు. జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో పూణే జిల్లాలోని ఖానవలి ప్రాంతంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. పూలే ప్రజల్లో వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకొచ్చారు. పూలే 1864 గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించారు. ఈ కేంద్రం ద్వారా వితంతువులైన గర్భిణీ స్త్రీలకు ఆయన అండగా నిలిచారు. సమాజంలో కుల వివక్ష, అగ్రవర్ణాల ఆదిపత్య దోరణి, మూఢనమ్మకాలు పూర్తిగా తుడిచిపెట్టుకు పోవాలంటే మాత్రం అందరూ చదువు నేర్చుకోవాలని తెలుసుకున్నాడు. ముఖ్యంగా నిమ్నవర్గాల ప్రజలు చదువుకోవడం ఎంతో ముఖ్యమని గుర్తించాడు. అందులో స్త్రీల చదువు మరెంతో ముఖ్యమని అందరికి సూచించాడు. స్త్రీలు చదువుకున్నప్పుడే సామాజిక చైతన్యం జరుగుతుందని తెలిపాడు. దీనికోసం అనుకున్నదే తడవుగా పూణేలో మొట్ట మొదటి సారిగా నిమ్న జాతుల బాలికల కోసం స్కూలును ప్రారంభించారు. ఆ పాఠశాలే దేశంలో మొదటిది. కానీ నిమ్న కులాల బాలికలకు ఎవరూ చదువు చెప్పడానికి ముందుకు రాకపోవడంతో పూలే 1848 లో తన భార్య సావిత్రి బాయి ఫూలేకి చదువు నేర్పించి ఆమెను టీచర్ గా తీర్చి దిద్దారు. పూలే శూద్ర వర్ణాల్లో వివక్షకు గురవుతున్న కులాల గురించి పోరాడటంతో పాటు అగ్ర వర్ణ వితంతువుల పునర్వివాహం కోసం కృషి చేశారు. 'సేద్యగాని చర్మకోల', 'గులాం గిరి ' అనే గ్రంథాలను పూలే రచించారు. శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి బ్రిటిష్ వారితో పాఠశాలలను ఏర్పాటు చేయించారు. 1872 లో ఒక బ్రాహ్మణ యువతికి పుట్టిన బిడ్డనే పూలే దంపతులు దత్తపుత్రునిగా స్వీకరించారు. బాలునికి యశ్వంత్ అని పేరు పెట్టారు. పూలే స్థాపించిన సత్యశోధక సమాజం . భగవంతుడికి భక్తుడికి మధ్య దళారీలుగా పురోహితులు ఉండవద్దని పిలుపునిచ్చింది. ఆ కాలంలోనే మునిసిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై ప్రజాప్రతినిధిగా కూడాసేవలందించారు. దీనబంధు అనే పత్రిక ద్వారా బీదల, కార్మికుల సమస్యలు సమాజానికి తెలిసేలా చేశారు. "నేను గొప్ప.. నువ్వు తక్కువ అన్న భేదాలు వద్దు, సమాజంలో అందరూ సమానులే.." అంటూ వెలుగెత్తి చాటిని వ్యక్తి ఫూలే. అట్టడుగువర్గాల అభివృద్ధే ధ్యేయంగా పోరాటం చేసిన పూలే నేటికీ ఎందరికో ఆదర్శం. అందుకే ఆయన విప్లవ స్ఫూర్తిని మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వంటి వారు తమ గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం సులభంగా అర్థమవుతుంది. అలాంటి మహనీయున్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలి. ఇప్పటికీ కొనసాగుతున్న వివక్షను రూపుమాపేందుకు కృషి చేయాలి. ఇప్పటికీ వంచించ బడుతున్న అణగారిన వర్గాలకు జ్యోతిబా పూలే పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి. పూలే అంటే యేడాదికి ఒక రోజు గుర్తు చేసుకునే పేరు కాదు. ప్రతి క్షణం సమాజ మార్పునకు కృషి చేసిన వ్యక్తని నేటి తరం అర్థం చేసుకోవాలి.

**డా యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, గౌతమ బుద్ధ అభివృద్ధి సమాఖ్య.**

## టి ఎస్ ఆర్ టి సి ఉత్తమ ఉద్యోగులకు సన్మాన సభ



మధిర నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుటిఎస్ఆర్టిసి మధిర డిపో నందు ఉత్తమ ఉద్యోగులకు పురస్కారం అందించడం జరిగింది. సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లకు అదేవిధంగా ఇంధన పొదుపులో ఇందును పొదుపు చేసిన ఉత్తమ డ్రైవర్లకు క్యాష్ అవార్డులు అందించడం జరిగినది . ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్ కండక్టర్లు జోగేశ్వరరావు, శేషయ్య ,అబ్బాస్ మియా, బాలకృష్ణ, రాధిక, బేబీ, పి ఆర్ కుమార్,బండి శ్రీను , టి పద్మావతి ,ఎస్ రవి, బి లక్ష్మీనారాయణ, కే రామకృష్ణ శ్యాంబాబు, భాస్కరరావు, నాగేశ్వరరావు, పిఎన్ రావు లకు క్యాష్ అవార్డులతో పాటు ప్రశాంత పత్రాన్ని డిపో మేనేజర్ దేవదానం గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మిగిలిన ఉద్యోగులు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి డిపో, సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరినారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది సూపర్వైజర్లు సెక్యూరిటీ సిబ్బంది డ్రైవర్ కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ



బోనకల్, నవంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి : మండల పరిధిలోని రావినూతల తూర్పు తండాలో ఎంపీపీ నిధుల నుండి కేటాయించిన నాలుగు లక్షల రూపాయల సిసి రోడ్డుకి మంగళవారం ఎంపీపీ కంకణాల సౌభాగ్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ తండాలో మరిన్ని సిసి రోడ్లు రావడానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, ఎంపీటీసీ కందిమల్ల రాధ, ఒకటో వార్డు మెంబర్ లావూరి వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, గ్రామ కార్యదర్శి గుగులోతు పంతు, ఒకటో శాఖా కార్యదర్శి మంద వీరభద్రం, రెండో శాఖ కార్యదర్శి కొంగర గోపి, మాజీ ఉపసర్పంచ్ గండు సైదులు, సిపిఎం నాయకులు దొండపాటి సత్యనారాయణ, షేక్ అఫ్జల్, సిపిఎం మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, తండా పెద్దలు అజ్మీర హర్లా, లావూరి హుస్సేన్, అజ్మీర శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుబ్రమణేశ్వరస్వామి షష్ఠి



చేవెళ్ళ నవంబర్ 29: (ప్రజాపాలన):సుబ్రమణ్యేశ్వరస్వామి షష్టి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం షష్టిపర్వదినాన్ని పురష్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని కొనగట్టు క్షేత్రం శ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో ప్రధానార్చకులు జె.ఎం. సురేష్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. షష్టి పర్వదినాన్న వివిధ దోషాలు, సర్పదోష నిర్వహణకు పాల అభిషేకం చేస్తే మేలు జరుగుతుందని, అదేవిధంగా సంతాన ప్రాప్తి కలుగుతుందని ప్రగాఢ విశ్వాసంతో ఆలయం వద్ద భక్తులు పోటెత్తారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

## షర్మిల అరెస్ట్ అప్రజాస్వామికం: టీఆర్ఎస్ నాయకుల దౌర్జన్యం నశించాలి..



పాలేరు నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధినేలకొండపల్లివైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ను అరెస్ట్ అప్రజాస్వామికం అని పార్టీ మండల అధ్యక్షుడు గుగులోత్ రూప్లానాయక్ ఆరోపించారు. మండల కేంద్రలలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న నాయకురాలను అరెస్ట్ చేయటం సిగ్గుచేటు అన్నారు. షర్మిల కాన్వాయ్ పై దాడి చేసిన టీఆర్ఎస్ నాయకుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లోకేసీఆర్ దౌర్జన్యం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటిబెదిరింపులకు భయపడేది లేదన్నారు. పాదయాత్రలో షర్మిల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయటం పనికిమాలిన చర్యగా అభివర్ణించారు. దాడులను తీవ్రంగా ఖండించారు. రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు గుగులోత్ నాగేశ్వరరావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వీరభద్రయ్య, పట్టణ అధ్యక్షుడు రేలా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### తాండూర్ మండల బిజెపి నాయకుల డిమాండ్




బెల్లంపల్లి నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని తాండూర్, రేచిని, కిష్టంపేట, కొత్తపల్లి, మాదారం గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన అక్రమ లే అవుట్ల పై, ప్రభుత్వ భూముల ఆక్రమణ, చెరువుల శిఖం, మత్తడి కాలువల, భూముల ఆక్రమణదారుల పై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొవాలని తాండూర్ మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బెల్లంపల్లి బాబు క్యాంప్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు, మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డిటిసీపి, అనుమతి,నాలా కన్వర్షన్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూముల్లో, ఏజెన్సీలోని అసైన్డ్ భూముల్లో, అక్రమ లే అవుట్లు ఏర్పాటు చేసి, అమ్ముకుంటూ ప్రభుత్వ, ఆదాయానికి నష్టం జేస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు మోసపూరిత మాటలతోఅమాయక ప్రజలకు ఓపెన్ ప్లాట్లను అమ్ముతుండటంతో కొనుగోలు చేసిన ప్రజలకు ఇంటి నిర్మాణం కోసం అనుమతులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తాండూర్, రేచిని గ్రామ పంచాయతీ పరిధిలోని పలు సర్వే నం, లోని వ్యవసాయ భూముల్లో ఎలాంటి అనుమతి లేకుండా, కోడిప్యాక రంజిత్ కుమార్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి, లే అవుట్లు చేసి, ధరణి పోర్టల్ లోగుంటల చొప్పున రిజిస్ట్రేషన్ చేపించి కొనుగోలు దారుల వద్ద నుండి డబ్బులు తీసుకుంటున్నారని, దీనితో ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలుగుతుందని తెలిపారు. రేచిని గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నం. 647, సర్వే సం. 648 లోగల ప్రభుత్వ భూమిని, రామయ్య చెరువు, కొత్తచెరువు, భీమయ్య చెరువు, డోంగుల్ చెరువు, చింతకుంట చెరువుల, శిఖం భూములు, చెరువుల మత్తడి కాలువల, పాత రోడ్లు ఆక్రమణకు గురయ్యాయని, అక్రమ లే అవుట్లు, ప్రభుత్వ భూముల ఆక్రమణల పైన విచారణ జరిపి,చర్య తీసుకోవాలని వారు కోరారు. గతంలో పలువురు అధికారులకు ఫిర్యాదు చేయగా, సంబంధిత అధికారులు అక్రమ లే అవుట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారని, వాటిని ఒక్కరోజు కూడా గడవకముందే గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారని ఆరోపించారు. రేచిని గ్రామ పరిధిలోని సర్వే నం. 206 లోని 5 ఎకరాల పద్నాలుగు గుంటల ఇనామ్ భూమిని ఆంధ్రప్రదేశ్ ఇనామ్ రద్దు చట్టం - 1955, నిబంధనలకు విరుద్ధంగా, ఓఆర్సీ లేకుండానే, రెవెన్యూ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోడిప్యాక రంజిత్ కుమార్ తో కుమ్మక్కై పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారని, కోడిప్యాక రంజిత్ కుమార్, తన రాజకీయ హోదా, డబ్బును ఉపయోగించి తన తండ్రి కోడిప్యాక భాస్కర్ స్నేహితులకు,సహితం ఇనామ్ భూమిని ఓఆర్సీ లేకుండా అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయించారని వీటన్నింటి పైన, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, బీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఆడే శ్రీనివాస్, పార్టీమండల ఉపాధ్యక్షులు బార్కోట్ సోమయ్య, బామినపల్లి ఆనంద్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర కోర్టు నూతన భవన నిర్మాణ పనుల్లో జాప్యం



మధిర నవంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి) నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన మధిరలో నిర్మిస్తున్న కోర్టు నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. రాజకీయ చైతన్యం కలిగిన మధిర ప్రాంతంలో నిజాం కాలం నుండి సుదీర్ఘకాలంగా మధిర కోర్టు ప్రజలకు అందుబాటులో ఉంది. కాలక్రమమైన ఈ భవనం కాస్త శిథిలావస్థకు చేరింది. దీనిపై మధిర బార్ అసోసియేషన్ అనేకసార్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు, హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా కలెక్టర్కు, జిల్లా న్యాయమూర్తికి వినతి పత్రాలు అందజేసి నూతన భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. దీంతో నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేశారు. కోర్టు మరమ్మతులు చేపట్టే వరకు అధికారులు మధిర పశువుల ఆసుపత్రి వద్ద తాత్కాలికంగా కోర్టు ఏర్పాటు చేశారు. రెండు నెలల్లో కోర్టు భవన నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తెస్తావని చెప్పిన కాంట్రాక్టర్ అడ్రస్ లేకుండా పోయారు నిధులు మంజూరై సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు మధిర కోర్టు నూతన భవన పనులు చేపట్టలేదు. మధిర కోర్టుకు నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ గత నెలలో మధిర బార్ అసోసియేషన్ పిలుపుమేరకు న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగారు. ప్రస్తుతం పశువుల ఆసుపత్రిలో నడుస్తున్న కోర్టులో సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కక్షిదారులకు కూడా సరైన వసతులు లేవని వారు వాపోతున్నారు. పశువుల ఆసుపత్రిలో దుర్భర పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి వస్తుందని న్యాయవాదులు వాపోతున్నారు. నూతన కోర్టు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ నూతన భవనం నిర్మాణం చేపట్టానికి ఎందుకు జాప్యం జరుగుతుందో అర్థం కావటం లేదని న్యాయవాదులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఎందుకు స్పందించట్లేదు అని న్యాయవాదులు ప్రశ్నిస్తున్నారు. పశువుల ఆస్పత్రి కోర్టు భవనంలో విధులు నామమాత్రంగా నిర్వహిస్తూ మిగతా పనులన్నీ శిథిలావస్థకు చేరిన కోర్టులోనే నిర్వహిస్తున్నట్లు న్యాయవాదులు పేర్కొన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నూతన కోర్టు నిర్మాణ పనులను చేపట్టాలని బార్ అసోసియేషన్ కోరారు.

## పోల్కం పల్లి గ్రామంలో తెరాస ముఖ్య కార్యకర్తల సమావేశం



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ని పోల్కం పల్లి గ్రామంలో తెరాస ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్ల దానయ్య అధ్యక్షత న నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతితులుగా ఇబ్రహీంపట్నం ఎంపిపి కృపేష్, మండల తెరాస అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం పటిష్టం చేయడంలో ప్రతి గ్రామం నుండి 100 మంది కార్యకర్తలకు ఇద్దరిని ఇన్చార్జిగా నియమించడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం తెచ్చి పార్టీని బలోపేతం చేయాలని టిఆర్ఎస్ ఒక్క పార్టీ మాత్రమే కాదని, అది తెలంగాణ ప్రజలకు రక్షణ కవచమని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకూరి అండాలుగిరి, ఎంపీటీసీ మంగ రవీందర్, దండుమైలారం పీఏసీఎస్ ఛైర్మెన్ బి. వెంకట్ రెడ్డి, మండల నాయకులు మంద సురేష్, డి. నర్సింహా, కె. ప్రభాకర్ రెడ్డి, బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి




చేవెళ్ల నియోజకవర్గం: (ప్రజా పాలన):చేవెళ్ల మండల కేంద్రంలో రాష్ట్రంలోని ఉద్యోగ నియామకాలు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ పిలుపుమేరకు చేవెళ్ల మండల తాసిల్దార్ కార్యాలయంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు..ఈ సందర్భంగా...... మాట్లాడుతూ..... యువకులు నిరుద్యోగులు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగ నియామకాలు జరగ లేదు ఉద్యోగ నియామకాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది కానీ వాటిని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు ఉద్యోగ నియామాలు చేపడతామంటూ నోటిఫికేషన్ల ను జారీ చేసి దాదాపు సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు ఏ ఒక్క ఉద్యోగం నియామకం జరగలేదు.నియామకాల జాప్యం వల్ల నిరుద్యోగులు విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో ప్రవేటు హాస్టల్లో ఫీజులు కట్టలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ నియామకాలు నిరుద్యోగ భృతి ఒక్కరికి 3016ఐ48౯144768 ఇవ్వాలని కోరుతున్నాం లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా.ఈ కార్యక్రమంలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి భాస్కర్,ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్,అంజన్ యాదవ్,టౌన్ ప్రెసిడెంట్ బండారి శేఖర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, రవీందర్,రామకృష్ణ,రంజిత్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు..



మణుగూరు ( ప్రజా పాలన. ):నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు. ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగినటువంటి నియోజకవర్గ కార్యకర్తల మీటింగులు జరిగినటువంటి సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధితో పాటు బూర్గంపాడు మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని. ఈ సమావేశంలో తెలియజేయడం జరిగినది. ప్రజలు బాగుండాలి అంటే ప్రజలలో తిరుగుతూ ప్రజలతో మమేకమై ప్రజల అవసరాలు తెలుసుకొని నడుచుకోవడంలోనే ఎంతో తృప్తి ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేయడం జరిగినది.. మండల అభివృద్ధి కోసం అంతర్గత రోడ్ల కోసం, హాస్పటల్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగినదని రాబోయే కాలంలో మరిన్ని నిధులు నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకురావడం జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేయడం జరిగినది. ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని దానిలో భాగంగానే రైతుల కోసం రైతుబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి అమోఘమైన పథకాలతో రైతు అభ్యున్నతికి తోడ్పడుతుందని 24 గంటలు కరెంటు ఇస్తుందని షాదీ ముబారక్ర , కళ్యాణ్ లక్ష్మీ వంటి పథకాలతో తెలంగాణ ఆడపడుచులకు అన్నగా కేసీఆర్ ఉంటారని వారి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పిఎసిఎస్ చైర్మన్ బిక్షసాని శ్రీనివాసరావు, సారపాక టౌన్ ప్రెసిడెంట్ శ్రీను, ప్రధాన కార్యదర్శి ఏసోబు, యువ నాయకుల చల్లకోటి పూర్ణ, చైతన్య రెడ్డి, భారీ శ్రీహరి, సాయిబాబా చుక్కపల్లి బాలాజీ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సేంద్రియా ఎరువుల గురించి అవగాహనా సదస్సులో పాల్గొన్న బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు మండలం ( ప్రజా పాలన): సోంపల్లి గ్రామంలో సేంద్రియ ఎరువుల గురించి గాదె నర్సిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం జెడ్పిటిసి కామరెడ్డి శ్రీలత మాట్లాడుతూ రైతులకు రసాయన ఎరువులకు సేంద్రియ ఎరువులకు వ్యత్యాసాన్ని వివరించారు. సేంద్రియ ఎరువులు ఉపయోగించడం వల్ల భూసారం దెబ్బతినకుండా ఉంటుందని వివరించారు., సేంద్రియ ఎరువులు ఉపయోగించటం వలన తక్కువ ఖర్చు తో వ్యవసాయం చేయటం సులభతరం అని వివరించారు సేంద్రియ ఎరువులు ఉపయోగించటం వలన అనారోగ్య పరిస్థితులు రాకుండా కాపాడుకోవొచ్చు అని తెలియజేసారు, ఈ కార్యక్రమం లో గాదె నరసిరెడ్డి , సోంపల్లి సర్పంచ్ రామజనేయులు ,మొరంపల్లిబంజార ఉపసర్పంచ్ కైపు లష్మినారాయణ రెడ్డి మోరంపల్లి బంజార వార్డ్ నెంబర్ పద్మ , ఎ డి తాతరావు , సొసైటీ డైరెక్టర్ బత్తుల రామకొండారెడ్డి, తోకల అనిత , రైతు బందు కో ఆర్డీ నేటర్ మారం శ్రీనివాస రెడ్డి, గాదె ఉష్ శ్రీ ,ఏ ఈ వో లావణ్య, పొడియం నరేందర్, స్థానిక రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి వేడుకలు



జన్నారం, నవంబర్ 29, ప్రజాపాలన: మహాత్మా జ్యోతి రావు పూలే 132వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని జన్నారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెట్టుపెల్లి గంగయ్య ఆధ్వర్యంలో పలు సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 250 సంవత్సరాల పూర్వం సమాజంలో బడుగు బలహీన వర్గాలకు విద్య అవసరమని, అందరికి విద్య అనే ఫలాలు అందుతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించిన వ్యక్తిని వారన్నారు. కేవలం ధనికులకు మాత్రమే పరిమితమైన విద్యను బడుగు బలహీన వర్గాలకు అందించిన గొప్ప వ్యక్తిని మహాత్మ జ్యోతిరావు పూలేను గుర్తు చేసుకున్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే నిరంతరం సమాజం అభివృద్ధి కోసం సమాజంలో ప్రతి ఒక్కరికి విద్యను అందించిన గొప్ప ఘనత వారికే చెందుతుందని తెలిపారు. సమాజంలో కుల వివక్ష పై,అంటరానితనం పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, మహిళలకు విద్యా ఆవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త పూలేను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, బోర్లకుంట ప్రభుదాస్ సయ్యద్ ఫసివుల్లా, కోడూరు చంద్రయ్య, నర్సింలు, కూకటికార్ల బుచ్చయ్య, ఆ దేపు లక్ష్మీనారాయణ, గంగాధర్ గంగన్న, మామిడి విజయ్, మామిడి పెల్లి ఇందయ్యా, బట్టల లచ్చా గౌడ్, వెంకన్న, రమేష్, ప్రశాంత్, అబ్దుల్, ముజ్జు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార్మికుల అభివృద్దే లక్ష్యంగా సీఎం కెసిఆర్ కృషి



జన్నారం, నవంబర్ 29, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకార్మికుల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖనాయక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందాన్ పెల్లి గ్రామ చెరువులోకి 9 లక్షల చేపపిల్లలను నీటిలోకి వదిలే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన మత్స్యకార్మికుల సొసైటీలను, వారి కోసం వివిధ పథకాలను రాష్ట్రంలో మత్స్య కార్మికుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, మండల కో-కన్వీనర్ మున్వవర్ అలీఖాన్, మత్స్య కార్మికులు, జన్నారం మండలం ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మధుసూదన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఉద్యమంలో ఇబ్రహీంపట్నం ప్రాంతంలో నిస్వార్ధపరుడుగా 20 సంవత్సరాలు గున్గల్ యాచారం సొసైటీ బ్యాంక్ చైర్మన్గా రైతులకు ఎన్నో విధాలుగా నిస్వార్ధంగా సేవలు అందించిన . పెద్దమనిషి నీవు ఉద్యమ నిర్వహణలో ఎన్ని ఆటుపోటులు ఎదురైనా కచ్చితంగా నిలబడ్డ ఉద్యమ నేతవు కొంతమంది ఉద్యమంలో హాటు పోటులు ఎదురైనా తట్టుకోలేక %ఎజూఅ% వేరే పార్టీలకు పోయి వచ్చిన వాళ్ళు ఉన్నప్పటికీ నీవు వికాసైనా సీపీఎం పార్టీ కామ్రేడ్ పాషా నరహరి రోశయ్య నాయకుల వారసత్వాన్ని ముందుకు సాగించే ఉద్యమ రథసారథి వి ఈ క్రమంలో నాకు నా సీపీఎం సహచర బందు గణానికి ఆదర్శంగా నిలిచిన మహా ఉద్యమనేతవు కామ్రేడ్ బి మధుసూదన్ రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా నీకు ఉద్యమాభి వందనాలు విప్లవ జేజేలు. మీ శ్రేయోభిలాషి ఆలంపల్లి నరసింహ సిపిఎం పార్టీ యాచారం మండలం కార్యదర్శి


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |
| ఎల్.వెంకట్ | మందమర్రి | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | కేతనపల్లి | 9701844456 |
| సాయిబాబు | భద్రాద్రి కొత్తగూడెం | 9603149645 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| ఊదిరి మహేష్ | చౌటుప్పల్ | 9550941419 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |


## దేవాలయ భూములను కాపాడాలని వినతి



మేడిపల్లి, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి )రామంతాపూర్ డివిజన్లో దేవాలయ భూములను కాపాడాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు తెలంగాణ దేవాదాయ ధర్మదాయా శాఖ కమిషినర్ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. డివిజన్లోని శ్రీనగర్ కాలనీ, శ్రీ రామ కాలనీల మధ్యలో వున్న దేవాలయ భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి అసాంఘిక కార్యక్రమాలతో పాటు గంజాయి సేవిస్తున్నారని, బస్తి వాసులను ప్రతి రోజు బ్రయబ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. డివిజన్లో ఉన్న అన్ని దేవాలయ భూములకు హద్దుబందు ఏర్పాటు చేసి, నిరూపుయోగంగా ఉన్న భూములను ప్రజలకు అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ కమిషనర్ను కోరారు. వెంటనే స్పందించిన కమిషనర్తమ బృందంతో రామంతాపూర్ కు వచ్చి దేవాలయ భూములను కపాడుతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు.

## కళ్యాణలక్ష్మీ పథకం పేదలకు వరంలాంటిది :మంత్రి మల్లారెడ్డి





మేడిపల్లి, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి ):ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొని మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లతో కలిసి మంత్రి మల్లారెడ్డి 23 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పెద్ద కంచె సమస్య గురించి అంబేద్కర్ సంఘం నేతలతో మంత్రి మల్లారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వే నెంబర్ 63/2 నుండి సర్వే నెంబర్ 63/25 వరకు గల 336 ఎకరాల భూమిని లాండ్ పూలింగ్ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉన్నదని, ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫైల్ పెండింగ్ ఉన్నదని, త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, సుమన్ నాయక్, బొమ్మక్ సుగుణ బాలయ్య, హేమలత జంగారెడ్డి, గుర్రాల రమ వెంకటేష్ యాదవ్, తెరాస అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, తెరాస సీనియర్ నాయకులు, అంబేద్కర్ సంఘం నేతలు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ ...: తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు



తల్లాడ, నవంబర్ 29 (ప్రజా పాలన న్యూస్): రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని బిల్లుపాడు (జగన్నాధపురం), అన్నారుగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సాయం లేకపోయినప్పటికీ రైతు పథకాలను యధావిధిగా కొనసాగిస్తున్నారని తెలిపారు. నిరంతరం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యతో పాటు రానున్న ఎన్నికల్లో మరోసారి టిఆర్ఎస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డెం వీర మోహన్ రెడ్డి, వైరా మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బిల్లుపాడు ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం, మేడ నరసింహారావు, వేమ శ్రీనివాసరావు, పాకాలపాటి వీరభద్రరావు, దమ్మాలపాటి బాబు, మేడ మోహన్ రావు, జక్కంపూడి నాగేశ్వరరావు, దీవెన కృష్ణమూర్తి, నల్లగొట్ల నగేష్, యలమర్తి కుటుంబరావు, నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్ రావు, రైతు సమన్వయ అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్గినేని సత్యనారాయణ, ఏఈఓ త్రివేణి, నాగుల్ మీరా, రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధిఇ: బ్రహీంపట్నం మున్సిపాలిటీ లొని ఖానపుర్ కు చెందిన అకుల యదయ్య తండ్రి సత్తయ్య కరొన సమయంలో హైదరాబాదు లొని ప్రవైట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో జరిగిన మెడికల్ బిల్లు గుర్చి ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి దృష్టికి రాగ నెడు ముఖ్యమంత్రి సహాయ నిది నుండిఎమ్మెల్యే 60,000 చెక్ ను నెడు అందించడం జరిగింది...గత నెలలో కుడ యదయ్య కుమారుడు అకుల మల్లెష్ కుడ ఆసుపత్రి లొ అనారోగ్యం పాలైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే 60,000 చెక్ ను సీఎం రిలిఫ్ ఫండ్ నుండి అందించడం జరిగింది.. ఒకె కుటుంబం నకు నెల వ్యవధి లొ ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా 1,20,000 అందించడం పట్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి కెసిఅర్ కు ఎమ్మెల్యే కిషన్ రెడ్డి కి కృతతలు తెల్పరు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద ప్రజల వరప్రదయని సి యమ్ రిలీఫ్ ఫండ్ అని అన్నరు..ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లొ ఇప్పటికే కొట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిది అందించడం జరిగింది అన్నరు..ఈ కార్యక్రమం లొ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగెటి లక్ష్మారెడ్డి, కొత్తకుర్మ లక్ష్మయ్య, మున్సిపాలిటీ ప్రదాన కార్యదర్శి మడుపు వేణు గోపాల్ రావు ఖానపుర్ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు పి.మహెందర్ మున్సిపాలిటీ సినియర్ నాయకులు సిద్దం నరేందర్, వి గణేష్, పి.అనంద్,అకుల శ్రీనివాస్, వి తిరుమల్, పాల్గొన్నారు,

## పెండింగ్ అక్రిడేషన్ కార్డుల జారీకి గ్రీన్ సిగ్నల్



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ పత్రికలు, చానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టుల రెండవ విడత అక్రిడేషన్ కార్డుల జారీకి జిల్లా అక్రిడేషన్ కమిటీ ఆమోదం తెలిపింది. మంగళవారం జరిగిన కమిటీ సమావేశంలో అర్హులైన జర్నలిస్టులకు కార్డులు జారీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, కమిటీ సభ్యులు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాధం రమేష్, సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, విష్ణు, సత్యనారాయణ, సయ్యద్ జాఫర్ హుస్సేన్, డిపిఆర్ఓ పద్మశ్రీ తదితరులు ఉన్నారు.

**డిసెంబర్ 5వ తేదీ నుంచి డీపీఆర్ఓ కార్యాలయంలో కార్డులు జారీ: శేఖర్ సాగర్**

రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ సంస్థలలో పనిచేస్తూ అక్రిడేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు పెట్టుకున్న అర్హులైన జర్నలిస్టులు రెండవ విడత లో భాగంగా డిసెంబర్ 5 వ తేది నుంచి జిల్లా పౌరసంబందాల అధికారి కార్యాలయంలో కార్డులు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ సూచించారు.

## ఉద్యోగాలు సాధించేదాకా యువతకు అండగా ఎంకేఆర్ ఫౌండేషన్ అధినేత, ఎమ్మెల్యే






ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యోగాలు సాధించేవరకు యువతకు అండగా ఎంకేఆర్ ఫౌండేషన్ చేయూతనందిస్తుందని ఫౌండేషన్ అధినేత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న శారీరక శిక్షణా శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.అభ్యర్థులకు ట్రాక్ సూట్లు, డ్రెస్ మెటీరియల్స్ ఆయన అందజేశారు, అభ్యర్థులకు అందిస్తున్న పాలు, గుడ్లు, పండ్లు, బిస్కెట్లను పరిశీలించారు. వసతులపై అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏసిపి ఉమామహేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, సీఐ రామకృష్ణ, ఎంపీపీ కృపేష్, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, ఫౌండేషన్ కార్యదర్శి జేర్లోని రాజు,ఫిజికల్ డైరెక్టర్లు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారులు



భద్రాచలం (ప్రజాపాలన. ): భద్రాచలం 28 నవంబర్ 2022 ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు-2022-23ను పురస్కరించుకొని జనవరి 1-1-2023 2-1-2023 జరిగే తెప్పోత్సవం మరియు ముక్కోటి వైకుంఠ ద్వారదర్శనం ఏర్పాట్ల పై సబ్-కలెక్టర్ వారి కార్యాలయం, భద్రాచలంలో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం శ్రీమతి ఆర్. రాత్నకల్యాని, రెవెన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం వారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీయుత అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ), భద్రాద్రి కొత్తగూడెం వారు ముఖ్య అధికారిగా మరియు ఇతర డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2 లోపు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ చేపట్టాలి: వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ




వికారాబాద్ బ్యూరో 29 నవంబర్ ప్రజా పాలన : పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తుల ప్రక్రియను డిసెంబర్ 2వ లోపు చేపట్టాలని కళాశాలల ప్రిన్సిపాల్స్ ను అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోస్ట్ మెట్రిక్ , ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, సహాయ సంక్షేమ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 85 వివిధ కళాశాలలో చదువుతున్న అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. 2022- 23 విద్యా సంవత్సరానికి 11475 మంది విద్యార్థులు రెన్యువల్ చేసుకోవాల్సి ఉండగా 6530 మంది మాత్రమే ఉపకార వేతనాలకై దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా నూతనంగా 7084 మంది ఉపకార వేతనాలకు అర్హులు కాగా కేవలం 2291 మంది మాత్రమే దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని, పూర్తిస్థాయిలో విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేలా సంబంధిత అధికారులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. నూతనంగా ఉపకార వేతనాలకై దరఖాస్తు చేసుకునే ప్రక్రియను డిసెంబర్ 5 లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఎస్సీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాజీవ్ విద్యా దీవెన పథకం కింద 647 మంది రెన్యువల్ చేసుకోవాల్సి ఉండగా 566 మంది 9, 10వ తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, అదే విధంగా న్యూ స్కీం కింద 5 నుండి 8వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న 692 మంది రెన్యువల్ చేసుకోవాల్సి ఉండగా 506 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని , మిగిలిపోయిన విద్యార్థులందరు దరఖాస్తులు చేసుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు తోడ్పాటునందించాలని ఆయన తెలిపారు. జిల్లాలోని ఎక్కువమంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తే అధికారులకు, జిల్లాకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు. అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ సమన్వయంతో పనిచేసి వంద శాతం ఉపకార వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశాలకు వచ్చే ముందు పక్కా సమాచారంతో సమావేశాలకు హాజరుకావాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎదుగుదలను ఓర్వలేకే టిఆర్ఎస్ కుట్రలు



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 28 (ప్రజాపాలన, ప్రతినిధి) : బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపడుతున్న ప్రజా సంగ్రామ యాత్రను ఆపేందుకు కుట్రలు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ వైఖరిని నిరసిస్తూ సోమవారం బిజెపి నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంత రాష్ట్ర రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతియుతంగా తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర కు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. యాత్రను యధావిధిగా కొనసాగించవచ్చని అనుమతి రావడంతో కెసిఆర్ ప్రభుత్వానికి చెప్పుతో కొట్టినట్లు అయిందన్నారు. పోలీసులు టిఆర్ఎస్ ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేయడం సిగ్గుచేటు అన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిజెపి నాయకులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఆత్మారాం నాయక్, కిరణ్ కుమార్. సురేష్, కోవ విజయ్, దౌలత్ రావు, భీమ్ రావు, మాణిక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ 60 వేల (కే.సావిత్రి) చెక్కును లబ్ధిదారునీ కుటుంబ సభ్యునికి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, ఉప్పల్, రామంతాపూర్ డివిజన్ల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి, ఎండి ముస్తాక్, మేకల ముత్యం రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, జాంగిర్ పాష ,నరేష్, భరత్ రెడ్డి ,నందికంటి శివ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఎస్పి కార్యాలయం ప్రారంభం

**బిఎస్పి జిల్లా అధ్యక్షుడు గొర్లకాడి క్రాంతికుమార్**



వికారాబాద్ బ్యూరో 29 నవంబర్ ప్రజాపాలన : బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం ప్రారంభం బుధవారం ప్రారంభం కానున్నదని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు గొర్లకాడి క్రాంతికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ విచ్చేయుచున్నారు. వికారాబాద్ అసెంబ్లీలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, బహుజన బంధువులు, ఆర్ఎస్పి అభిమానులు, అందరూ మధ్యాహ్నం 12:30 గంటలకు ఎన్టీఆర్ చౌరస్తాలో ఉన్న జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంతో పాటు కొత్త జాయినింగ్స్ ఆర్ఎస్పి ప్రవీణ్ కుమార్ సమక్షంలో జరుగుతాయని వివరించారు.

# తరిగోపులను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 29 నవంబర్ ప్రజా పాలన : తరిగోపుల గ్రామాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం ధారూర్ పరిధిలోని తరిగోపుల గ్రామములో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కోస్నం విశాల వెంకట్రాంరెడ్డితో కలిసి మీతో నేను కార్యక్రమంలో భాగంగా గల్లి గల్లి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజల కోరిక మేరకు త్వరలో తరిగోపుల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిద్దామన్నారు. అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామంలో కొన్ని కాలనీలకు థర్డ్ వైర్ ఏర్పాటు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన స్థంబాలకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి, విద్యుత్ దీపాలు అమర్చాలన్నారు. పంటపొలాల్లో పలుచోట్ల వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని తెలిపారు. అవసరమైన చోట నూతనంగా విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాన్స్ఫార్మర్ మరో ప్రదేశానికి మార్చాలాన్నారు. గ్రామంలో పాడు బడ్డ ఇండ్లను, పిచ్చిమొక్కలను, మురుగు కాలువలను శుభ్రం చేయకుండా ఏం చేస్తున్నారని, పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లె ప్రగతిలో చేయలేని పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మిషన్ భగీరథ పైపుల లీకేజీలను వెంటనే సరి చేయాలన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని ప్రతి ఇంటికి అందించాలని స్పష్టం చేశారు. ప్రజలు మిషన్ భగీరథ నీటిని త్రాగేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలోని అవసరమైన చోట రోడ్లు, అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి కృషి చేద్దామన్నారు. పశువుల డాక్టర్ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని పశు వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. తరిగోపుల గ్రామానికి చెందిన కె. యాదమ్మ, ఇ. వెంకటేష్ లకు మంజూరైన రెండు సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలోని నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ (ఎన్సిడి), (బీపీ, షుగర్ పేషెంట్ల) ఇళ్లకు వెళ్లి ఏఎన్ఎంలు ఆశావర్కర్లు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని వాటిని వాడుకలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి కోస్నం సుజాత మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కోస్నం వేణుగోపాల్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ ముచ్చర్ల సంతోష్ కుమార్ గుప్తా మండల రైతుబంధు అధ్యక్షుడు రుద్రారం వెంకటయ్య ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య ముదిరాజ్ రాజు గుప్తా పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మండల టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కృషి అభినందనీయం: మున్సిపల్ చైర్మెన్ జక్కుల శ్వేత



బెల్లంపల్లి నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: కాల్ టెక్స్ ఏరియాలో వ్యాపార సముదాయాల ఏర్పాటుకు స్థానిక కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ చేస్తున్న కృషి అభినందనీయమని, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత అన్నారు.సోమవారం స్థానిక 12 వ వార్డ్ కాల్టెక్స్ ఏరియాలో ఎంతో అందంగ ఆధునికరించిన" స్వీట్ "దుకాణాన్ని ఆమె ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణం లోని కాల్ టెక్స్ ప్రాంతంలో నూతనంగా స్వీట్స్ దుకాణం ఏర్పాటు చేయడం అభినందనీయమని, నూతనంగా ఏర్పాటుచేసిన దుకాణంలో అన్ని రకాల స్వీట్స్ వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని, కాల్ టెక్స్ ప్రాంతంలో రోజు రోజుకు వ్యాపార సంస్థలు ఏర్పాటు చేయడంలో స్థానిక కౌన్సిలర్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నెల్లి శ్రీలత, నాయకులు జక్కుల శ్రీధర్,నెల్లి రమేష్ , టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ దిరిశాల ప్రమీల..



తల్లాడ, నవంబర్ 29 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని బస్వాపురం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీ నారాయణతో కలిసి తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ధాన్యాన్ని ఆరబెట్టి నిబంధనల ప్రకారం కేంద్రానికి తీసుకురావాలన్నారు. రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, టిఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, ఏఈఓ నాగేశ్వరరావు, గ్రామ రైతు సమన్వయకర్త చాకర్లమూడి కృష్ణారావు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సైదురెడ్డి, సెక్రటరీ నరసింహారావు, బీసీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రైతులు సూరంపల్లి బాబురావు, వెంకటరెడ్డి దొబ్బల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలు కోతుల బెడద నివారించాలి



జన్నారం, నవంబర్ 29, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతలపల్లి గ్రామంలోని వీధి కుక్కలు ఎక్కువగా ఉండడంతో వాటి బెడద నివారించాలని మంగళవారం బిజెపి పార్టీ ఖానాపూర్ అసెంబ్లీ ఐటీ సెల్ కో-కోన్వినార్ బుర్రగడ్డ జగన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఏ విధికి వెళ్లిన కుక్కలు గుంపులు గుంపులుగా ఉంటున్నాయని, ప్రజలు వీధుల వెంట వెళ్లాలంటే భయపడుతున్నారు. గ్రామ రహదారి గుండా వానాలపై వెళ్లే వారి వెంట పడుతున్నాయని, ఇప్పటికీ అనేకమంది పిల్లలను పెద్దలను గయపరిచాయని, వీటికి పిచ్చి ఎక్కక ముందే పట్టించి జంతు సంరక్షణ కేంద్రానికి తరలించాలన్నారు. మిగిలిన వాటికి పిల్లలను పుట్టకుండా ఇంజక్షన్ వేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని అనేక గ్రామాలలో కోతుల బెడద కూడా విపరీతంగా ఉన్నదని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. గ్రామాలలో వున్న కోతులు ఇండ్లలోకి ప్రవేశించి ఇంటిలో వస్తువులను ధ్వంసం చేస్తున్నాయని అన్నారు. వీటికి కూడా సాధ్యమైనంత త్వరగా పట్టించి అడవిలోకి వదిలివేయాలని ఆయన కోరారు. మండలంలోని ప్రభుత్వ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కల కోతల బెడదను నివారించాలని ఆయన కోరారు.

## బీసీలకు చట్టసభలో 50% రిజర్వేషన్ కల్పించాలి



జన్నారం, నవంబర్ 29, ప్రజాపాలన: బీసీలకు చట్టసభలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘం ఉధ్యామ పోరాట సమితి మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ ఏ కే నరసింహులు అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని విలేకరుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంటులో బీసీల రిజర్వేషన్లపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పోరాటం చేసి, బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 12 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ వాడి ద్వారా బీసీలకు ఎలాంటి న్యాయం జరగడం లేదన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి చట్టసభలో రిజర్వేషన్ల కోసం నడుం బిగించాలని ఆయన కోరారు. బీసీలు అంతా ఏకమై కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘం కో కన్వీనర్ కోడూరు చంద్రయ్య, సాంబారి అంజయ్య, చెట్టిపెల్లి గంగయ్య, మామిడి విజయ్, శ్రీ రాముల గంగాధర్, వేయికండ్ల రవి, కాడార్ల నర్సయ్య శ్రీపాద రమేష్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## ఎన్.సి.సి.కోటా లో బాసర ఐఐఐటి లో సీటు పొందిన ఆలేరు ఉన్నత పాఠశాల విద్యార్థి




యాదాద్రి భువనగిరి జిల్లా 29 నవంబర్ ప్రజాపాలన:బుగ్గ శ్రుతి బాసర లోని త్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విషయం ఆలేరు ఎన్. సి .సి. అధికారి దూడల వెంకటేష్ తెలిపారు. ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బుగ్గ శ్రుతి బాసర లోని త్రిపుల్ ఐటీ లో సీటు పొందిందని ఆలేరు ఎన్. సి. సి. అధికారి దూడల వెంకటేష్ ఈ సందర్భంగా తెలిపారు. నిన్న ట్రిపుల్ ఐటీ అధికారులు ప్రకటించిన ఎన్.సి.సి. కోటా లో బుగ్గ శ్రుతి కి సీటు లభించిందని అన్నారు. గత సంవత్సరం 2021-22 లో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన శ్రుతి 8,9 తరగతులలో ఎన్.సి.సి. కోర్స్ ఆలేరు పాఠశాలలో పూర్తి చేసింది. ఉన్నత పాఠశాల విద్యార్థి సీటు సాధించటం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.మండల విద్యాధికారి బచ్చు లక్ష్మినారాయణ, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ సీస గోవర్ధన్, ప్రధానోపాధ్యాయులు ఎస్ .నారాయణ, ఉపాధ్యాయులు కోటగిరి శేఖర్, మంద సోమరాజు, హరినాథ్ రెడ్డి, యోగేశ్వరరావు, మురళి, కాజా అలీ, సాంబశివ, నవీన్ కుమార్, రవి, వేణు, శ్యామసుందరి, కవిత, మేరీ స్వరూప రాణి, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, స్వర్ణలత, మీరా, దుర్గమ్మ సీఆర్పీ తిరుపతి తదితరులుబుగ్గ శృతిని అభినందించారు.తనకు అభిమానంతో అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులకు పెద్ద లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్వాలిటీ బేకరీ,ఏ3జిమ్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిది: ఇబ్రహీంపట్నం లో వ్యాపారాలను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. సాగర్ ప్రధాన రహదారిపై ఉన్న క్వాలిటీ బేకరీ, ఏ3 జిమ్ ను సోమవారం లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న యువత వ్యాపార రంగంలో కూడా రాణించాలని ఆయన అన్నారు. ప్రతిరోజు వ్యాయామంతో మానసిక ప్రశాంతతతో పాటు దేహ దారుఢ్యం కూడా పెరుగుతుందని ప్రతి ఒక్కరికి వ్యాయామం అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, సత్తు వెంకటరమణారెడ్డి, సల్మాన్ ఫరీస్, షఫీ, నజీబ్ మున్నిస్, బాపుట్టి, సల్మాన్, రజాక్, మసుర్ కౌన్సిలర్ నల్లబోల్ శ్రీనివాస్ రెడ్డి, మంద సుధాకర్, ముత్యాల చిన్న, యాచారంరవీందర్ పాల్గొన్నారు.



## స్టైల్ కా బాప్ అనిపించావ్ గా అనన్య!



బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టెంప్టింగ్ పోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇన్ స్టా వేదికగా బ్యూటీ మంటలు రేపడం షరా మామూలే. డిజైనర్ దుస్తుల్లో తనదైన గ్లామ్ తో ఆకట్టుకుటుంది. అల్ట్రా మోడ్రన్ లుక్ లోనూ అనన్య మెరుపులు సమ్ థింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంటాయి. స్టైలిష్ ఎంపికల్లోనూ అనన్య వావ్ అనిపిస్తుంది. తాజాగా బ్యూటీ డిజైన్డ్ లెదర్ దుస్తుల్లో స్టైల్ కా బాప్ అనిపిస్తుంది. ఇదిగో బ్రౌన్ కలర్ లెదర్ డిజైన్ లో ఆకట్టుకుంటుంది. మ్యాచింగ్ ఇన్నర్ వేర్ సైతం సేమ్ కలర్. ఆ బొందుల మధ్యలో అనన్య అందాలు అంతే హైలైట్ అవుతున్నాయి. స్టైలిష్ హెయిర్ స్టైల్ డ్రెస్.. అందమైన పెదాలపై ఎర్రటి లిప్ స్టిక్.. కవ్వించే కళ్లు ఆద్యంతం అమ్మడిలో బ్యూటీని హైలైట్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. అభిమానులు సహా బాలీవుడ్ సెలబ్రిటీలు అనన్య ఫోజుపై కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక బ్యూటీ కెరీర్ సంగతి చూస్తే బాలీవుడ్ లో బిజీ అయ్యే ప్రయత్నాల్లో ఉంది. టాలీవుడ్ లో లైగర్ తో ఎంట్రీ ఇచ్చినా ఫలితం తేడాగా రావడంతో సీన్ అర్ధమైంది. ఈ నేపథ్యంలో మరో ఆలోచన లేకుండా మాతృభాషలోనే మన ట్యాలెంట్కి తగ్గ అవకాశాలున్నాయని భావించి ఆ దిశగా అడుగులు వేస్తుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో రెండు ప్రాజెక్ట్ లు రెడీగా ఉన్నాయి. 'కో గయే హమ్ ఖాన్' చిత్రం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మరో సినిమా 'డ్రీమ్ గర్ల్ -2' షూటింగ్ దశలో ఉంది. ఈ రెండు సినిమాలపై అనన్య భారీ ఆశలు పెట్టుకుంది. హిట్ అయితే మరిన్ని ఛాన్సులు అందుకోవచ్చని ఆశిస్తుంది. మరి అమ్మడి టైమ్ ఎలా నడుస్తుందో చూడాలి.

## ఇక మెగాస్టార్ గానే చిరంజీవి ముగింపు!



149 సినిమాల వరకూ మెగాస్టార్ చిరంజీవి మెరుపులు ఎలా కొనసాగాయో చెప్పాల్సిన పనిలేదు. అపజయమెరుగని నటుడిగా తెలుగు ప్రేక్షకుల్ని అలరించారు. సరిగ్గా 150వ సినిమా ల్యాండ్ మార్క్ మూవీ కి చేరే సరికి ఒక్కసారిగా చిరంజీవి పొలిటికల్ టర్న్ తీసుకున్నారు. ప్రజారాజ్యం పార్టీని స్థాపించడంతో దాదాపు తొమ్మిదేళ్ల పాటు మ్యాకప్ కు దూరమయ్యారు. అప్పటివరకూ నటుడిగా సేవలందించిన చిరంజీవి ప్రజా నాయకుడిగా సేవలందించాలని ఆ రకమైన టర్న్ తీసుకున్నారు. కానీ అక్కడ ఆయన ఆశించిన విధంగా కెరీర్ సాగలేదు. చిరంజీవి లాంటి సౌమ్యుడు రాజకీయాల్లో రాణంచాలేడని ఆయన స్వయంగా ప్రకటించి నిష్క్రమించారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ సినిమాల్లోకి కంబ్యాక్ అయ్యారు. 150వ సినిమాగా 'ఖైదీ నెంబర్ 150' లో నటించి భారీ సక్సెస్ అందుకుని బాస్ ఈజ్ బ్యాక్ అనిపించారు. ఆ తర్వాత మెగాస్టార్ రాజకీయాలు పట్టించుకున్నది లేదు. పలు పార్టీలు ఆహ్వానం పలికినప్పటికీ తిరస్కరించి నటుడిగానే కొనసాగారు. అయితే సోదరుడు జనసేన పార్టీస్థాపించినా రాజకీయా నాయకుడిగా ఏ నాడు ఆయన కామెంట్ చేయలేదు. పీకే ప్రయాణంలో సక్సెస్ అవ్వాలని ఆకాక్షించారే తప్ప! తాను మళ్లీ రాజకీయుల చేస్తానని చెప్పింది లేదు. అయినా మీడియాలో కథనాలు మాత్రం షరా మూములే. తాజాగా 53వ అంతర్జాతీయ చలన చిత్రాత్రోవాల్లో ఆయన మనసులో మాటని మరోసారి బయట పెట్టారు. 'పదేళ్లు విరామం తీసుకుని సినిమాల్లోకి వచ్చిన తర్వాత అభిమానులు రెట్టింపు అభిమానం చూపించారు తప్ప తగ్గించలేదు. వాళ్లందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటాను.

## మణిశర్మ కూడా ట్రిగ్గర్ ఆయనవైపే తిప్పేశాడు!



'ఆచార్య'.. ఈ మధ్య కాలంలో ఈ సినిమాపై జరిగిన చర్చ మరే సినిమాపై జరగలేదు. మెగాస్టార్ చిరంజీవి ఊరి కోరి మరీ చేసిన సినిమా ఇది. ఇందులో రామ్ చరణ్ ఖచ్చితంగా వుండాల్సిందేనని పట్టుబట్టి మరీ చేశారు. కొరటాల శివ డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఇప్పటికీ మెగా ఫ్యాన్స్ కి ఓ నైట్ మేర్ లా మారి వెంటాడుతోంది. చిరు నటించిన సినిమాల్లో అత్యంత డిజాస్టర్ అనిపించుకున్న ఈ మూవీపై ఇప్పటికీ ఎవరో ఒకరు ఏదో ఒకటి చెబుతూనే వున్నారు. ఎక్కడ లోపం జరిగింది?.. ఎందువల్ల ఈ మూవీ డిజాస్టర్ గా మిగిలింది? అనే విషయాలు అప్పుడప్పుడు బయటికి వస్తూనే వున్నాయి. ఈ మూవీ రిలీజ్ తరువాత మెగాస్టార్ చిరంజీవి తను పాల్గొన్న చిన్న సినిమాల ప్రీ రిలీజ్ ఈవెంట్ లలో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కొంత మంది దర్శకుడు సెట్ లోనే డైలాగ్ లు సీన్ లు రాస్తున్నారని అలాంటి పద్ధతిని మార్చుకోవాలంటూ ఇండైరెక్ట్ గా దర్శకుడు కొరటాల శివపై విమర్శలు చేశారు. ఆ తరువాత కూడా నేరుగా కొరటాలని ట్రిగ్గర్ చేయకపోయినా ఇండైరెక్ట్ గా విమర్శలు చేయడం ఇండస్ట్రీ వర్గాల్లో చరక్చకు దారి తీసింది. రామ్ చరణ్ కూడా 'ఆచార్య' రిజల్ట్ పై పెదవి విరిచిన విషయం తెలిసిందే. ఇప్పటికీ మెగా అభిమానుల్ని వెంటాడుతున్న 'ఆచార్య' ఫలితంపై తాజాగా సంగీత దర్శకుడు మణిశర్మ స్పందించారు. సినిమాకు మణిశర్మ అందించిన సంగీతంపై కూడా విమర్శలు ఎదురయ్యాయి. గతంలో మెగాస్టార్ నటించిన పలు సినిమాలకు మణిశర్మ సంగీతం అందించిన విషయం తెలిసిందే. ఫ్లాప్ సినిమాలకు కూడా మణిశర్మ అందించిన సంగీతం ఇప్పటికీ మారు మ్రోగుతూనే వుంది. చూడాలని వుంది బావగారు బాగున్నారా ఇంద్ర జై చిరంజీవ వంటి తదితర సినిమాలకు మణిశర్మ సంగీతం అందించారు. ఈ సినిమాల ఆడియో ఆల్బమ్స్ ఇప్పటికీ మెగా అభిమానుల్ని అలరిస్తూనే వుంటాయి. చిరు కు అలాంటి బ్లాక్ బస్టర్ ఆడియోలని అందించిన మణిశర్మ 'ఆచార్య'కు మాత్రం ఆ స్థాయి సాంగ్స్ ని నేపథ్య సంగీతాన్ని అందించలేకపోయాడు. దీంతో ఆయనపై చిరు అభిమానులు మండిపడ్డారు. ఇదే విషయాన్ని తాజాగా ఆలీ టాక్ షోలో అడిగితే మణిశర్మ షాకింగ్ విషయాన్ని బయటపెట్టడం విశేషం. ఈ ఆల్బమ్ లో రెండు పాటలు హిట్టయ్యాయని అయితే మిగతా పాటలకు కూడా ట్యూన్స్ ఇచ్చానని అయితే దర్శకుడు కొత్తగా కావాలని అడగడంతో వాటిని మార్చి వేరే ఇచ్చానని స్పష్టం చేశాడు. అంటే తాను హిట్ సాంగ్స్ ఇచ్చానని కానీ దర్శకుడు కొరటాల శివనే అలాంటి ట్యూన్ లు తీసుకున్నాడని అందులో తన తప్పేమీ లేదని ట్రిగ్గర్ ని కొరటాల శివ వైపు తిప్పడం ఆసక్తికరంగా మారింది. ఫైనల్ గా అంతా 'ఆచార్య' ఫ్లాప్ కి కారణం కొరటాల శివనే అని తేల్చేయడం కొసమెరుపు.

## యశోదలో ఇక ఆ పేరు కనిపించదు



సమంత యశోద పై నెలకొన్న వివాదానికి ఎట్టకేలకు శుభం కార్డు పడింది. ఈ సినిమాపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఈవా ఆసుపత్రి నిర్వాహకులతో ఈ చిత్ర నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ సంప్రదింపులు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు. ఇకపై ఈ సినిమాలో ఈవా అనే పేరు కనిపించదు అని చెప్పారు. సరోగసీ ప్రధాన కథావస్తువుగా తీసుకుని సమంత నటించిన ఈ చిత్రం ఇటీవలే విడుదలై మంచి కమర్షియల్ సక్సెస్ సాధించింది. సినిమాలో సమంత తన నటనతో విమర్శకుల ప్రశంసలు కూడా పొందింది. అంతా సవ్యంగా ఉంది అనుకుంటున్న ఈ సినిమా అనూహ్యంగా వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాలో తమ సంస్థ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని ఈవా హాస్పిటల్స్ ఎండీ మోహన్రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. యశోద సినిమా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ హీరోయిన్ సమంత డైరెక్టర్స్ హరీశ్ నారాయణ్ హరిశంకర్లపైన రూ. 5 కోట్లకు పరువు నష్టం దావా కూడా వేశారు. దాంతో ఈ సినిమా చుట్టూ వివాదాలు అల్లుకున్నాయి. యశోద సినిమాలో తమ సంస్థ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా ఈవా ఆసుపత్రి పేరును ఉపయోగించి చూపించారని దానివల్ల తమ సంస్థ ఇమేజ్ దెబ్బతింటోదని ఈ సినిమాను ఓటీటీలో ఇతర డిజిటల్ ప్లాట్ఫామ్స్లో ప్రదర్శించకుండా నిలిపివేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఆ సంస్థ ఎండీ మోహన్రావు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పైన స్పందించిన సిటీ సివిల్ కోర్టు ఈ చిత్రం ఓటీటీలో ప్రదర్శనను నిలిపివేయాలని ఆదేశిస్తూ ఈవా ఆసుపత్రి పిటిషన్పై స్పందించాలని చిత్ర నిర్మాతకు దర్శకులకు నోటీసులు జారీ చేసింది. దీంతో యశోద సినిమా వివాదంలో చిక్కుకున్నట్లయింది. ఈ నేపథ్యంలో ఈ సినిమా నిర్మాత రంగంలోకి దిగి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించే దిశగా దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఈవా సంస్థ అధినేతలతో మాట్లాడి వారి అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సినిమాలో ఈవా సంస్థ పేరు కనపడకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దాంతో వివాదానికి ముగింపు పడినట్లయింది.

## శౌర్య బాబు భలే టైటిల్ పట్టాడే..!



యంగ్ హీరో నాగ శౌర్య సక్సెస్ ఫ్లాప్ లతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. హీరోగా ఈయన ఆ మధ్య కృష్ణ బ్రింద విహారి సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. టైటిల్స్ విషయంలో నాగ శౌర్య కాస్త ఎక్కువగానే వర్కౌట్స్ చేస్తాడు అనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఆయన సినిమాల టైటిల్స్ కాస్త విభిన్నంగా క్యాచీగా ఉంటాయి అనే టాక్ ఉంది. ఇప్పుడు అదే టాక్ కంటిన్యూ అయ్యేలా నాగ శౌర్య కొత్త టైటిల్ ఉంది. విభిన్నంగా ఉండటంతో పాటు క్యాచీగా ఉందంటూ ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం శౌర్య బాబు చేస్తున్న సినిమా యొక్క టైటిల్ ను రంగబలి అంటూ ఖరారు చేసేందుకు పరిశీలిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. రంగబలి టైటిల్ రెండు సూపర్ హిట్ సినిమాల యొక్క టైటిల్స్ ను ఇన్స్పిరేషన్ గా తీసుకుని పెట్టినట్లుగా ఉంది అంటూ కూడా టాక్ వినిపిస్తుంది. మొత్తానికి నాగ శౌర్య సినిమా ఫలితం ఏమో కానీ రంగబలి టైటిల్ తో మాత్రం అందరి దృష్టిని ఆకర్షించడం ఖాయం అన్నట్లుగా టైటిల్ ను చూస్తూ ఉంటే అర్థం అవుతుంది. నాగ శౌర్య ఈ సినిమా కోసం కాస్త ఎక్కువ కష్టపడుతున్నాడు అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా కోసం భారీగా ఖర్చు చేసి ఒక సెట్టింగ్ ను వేయడం జరిగిందట. ఆ సెట్టింగ్ లోనే మెజార్టీ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. ఆ మధ్య నాగ శౌర్య ఈ సినిమా షూటింగ్ లో పాల్గొన్న సందర్భంగానే అస్వస్థతకు గురి అయ్యాడు. మళ్లీ ఇప్పుడు షూటింగ్ లో జాయిన్ అయినట్లుగా తెలుస్తోంది.

## త్రివిక్రమ్ తో ఎన్టీఆర్.. మళ్లీ కలుస్తున్నారా?



టాలీవుడ్ లో స్టార్ హీరోల క్రేజీ ప్రాజెక్ట్ ల పరిస్థితి అనుకున్నది ఒక్కటి అయ్యింది మరొకటి అన్నట్టుగా మారుతోంది. ఇక హీరోతో అనుకున్న ప్రాజెక్ట్ కట్ చేస్తే.. మరో హీరోకు వెళుతోంది. దీంతో ముందు అనుకున్న హీరోకు.. దర్శకుడికి మధ్య ఏదో జరిగింది.. అందుకే అనుకున్న ప్రాజెక్ట్ చేతులు మారిందంటూ ప్రచారం జరగడం సర్వసాధారణంగా మారింది. ఈ ప్రచారానికి తగ్గట్టే హీరోలు దర్శకులు కూడా వ్యవహరిస్తుండటంతో మళ్లీ వీళ్లు కలిసి పని చేస్తారా? అనే అనుమానం అందరిలోనూ కలుగుతోంది. అయితే ఇక్కడ శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు అంటూ వుండరు. సమయాన్ని.. సందర్భాన్ని బట్టి కలిసిపోతుంటారంతే. స్టార్ హీరోలు.. డైరెక్టర్లు కూడా అంతే.. ఒక్క హిట్టు పడగానే జాతకాలు సమీకరణాలు మారిపోయే ఇండస్ట్రీ ఇది. అందుకే ఎవరు ఎప్పుడు ఎలా కలుస్తారో.. ఎందుకు విడిపోయి దూరంగా వుంటారో చెప్పడం కష్టం. ఇదిలా వుంటే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్.. ఎన్టీఆర్ మళ్లీ కలవాలనుకుంటున్నారా? .. ఇద్దరు కలిసి సినిమా చేయాలనుకుంటున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కొన్ని నెలల క్రితం త్రివిక్రమ్ – ఎన్టీఆర్ కలిసి ఓ భారీ సినిమా చేయాలనుకున్నారు. నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో యువ సుధా ఆర్ట్స్ బ్యానర్ పై సుధాకర్ మిక్కిలినేని ఈ మూవీని నిర్మించాలని ప్లాన్ చేశారు. అధికారికంగా ప్రకటన కూడా వచ్చేసింది. ఇక అఫీషియల్ లాంచింగ్.. రెగ్యులర్ షూటింగ్ పై అప్ డేట్ రావాలి.. ఎన్టీఆర్ 'ఆర్ఆర్ఆర్' ని పూర్తి చేసి బయటికి రావడమే ఆలస్యం ప్రాజెక్ట్ పట్టాలెక్కడమే అనుకున్నారంతా కానీ కట్ చేస్తే.. సీన్ మారింది. ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇంత ఆర్భాటం చేసిన ఈ ప్రాజెక్ట్ ఎందుకు ఆగిందని చర్చ జరిగింది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989